

నిబద్ధతగల కార్మిక నిజపక్షం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 22-11-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 206 రూ॥ 6.00



నరేందర్ నన్నపనేని..
పేదల పెన్నిధి!





- పేదల జీవితాలలో వెలుగుల సన్నిధి
- గులాబీ జెండా రెపరెపల సునామీ
- నేనేంటో మళ్ళీ చూపిస్తా..”బీఆర్ఎస్” కు పూర్వ వైభవం తెస్తా!

వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్ర రావు తో మనసులో మాట

- ఎదురులేని శక్తిగా తిరుగులేని విజయం కోసం శ్రమిస్తా!
- కదన రంగంలో కి దిగుతున్నా..కార్య క్షేత్రంలో కదం తొక్కుతా!
- పెద్ద ఎత్తున “బీఆర్ఎస్” పటాలం తయారు చేస్తా.
- పార్టీ బలగం పెంచుతా..చేరికలలో సునామీ సృష్టిస్తా.
- ఉమ్మడి వరంగల్ జిల్లా గులాబీ మయంలో ముందుండి నడుస్తా.
- మళ్ళీ కేసీఆర్ సీఎం అయ్యేందుకు నా పాత్ర పోషిస్తా..
- ఉద్యమ కాలం నాటి ఊపును మళ్ళీ తీసుకొస్తా.
- వరంగల్ నుంచే “బీఆర్ఎస్” విజయానికి బాటలు వేస్తా..
- నా కర్తవ్యం నిర్వహించి..గులాబీ జెండా ఎగురవేస్తా.
- 33 ఏళ్ల రాజకీయం రంగరిస్తా..
- ప్రజల గుండెల్లో గులాబీ స్థానం పదిలం చేస్తా..
- మాయ మాటల కాంగ్రెస్ కు మళ్ళీ చీకటి రోజులు తెస్తా..
- నమ్మించి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ను కనిపించ కుండా చేస్తా.
- వరంగల్ ను గులాబీ అడ్డాచేసి కాంగ్రెస్ గుండెల్లో నిద్ర పోతా.
- “కేసీఆర్” మళ్ళీ సీఎం అయ్యేందుకు, “బీఆర్ఎస్” అధికారం కోసం కృషి చేస్తా..

తెలంగాణ తెచ్చింది కేసీఆర్..బంగారు తెలంగాణ చేసింది కేసీఆర్.

కృషికి నిర్వచనం. పట్టుదలకు ప్రతిరూపం. నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. అంకిత భావానికి ఆదర్శం. ఈ సుగుణాలన్నీ వున్న నాయకుడు వరంగల్ ఈస్ట్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేనినరేందర్. చిన్న తనం నుంచే ప్రజా సేవ కోసం ఆయన పడిన తనకు నిలువెత్తు సాక్ష్యం. చిన్న వయసు నుంచి జనంకోసం పరితపించిన నాయకుడు నన్నపనేని నరేందర్. అలా ప్రజా సేవ కోసం, ప్రజా చైతన్యం కోసం, ప్రజల్లో ఆలోచన కోసం, అవగాహన కోసం, సమాజం కోసం చేసిన ఆలోచనతలో రాజకీయాల వైపు అడుగులు వేశారు. ఎన్నిక ఏదైనా సరే గెలుస్తూ వచ్చారు. ప్రజల మనసు గెలుచుకుంటూ వచ్చారు. గత ఎన్నికలు మినహా ఓటమి ఎరగని నాయకుడిగా విజయాలు చవి చూస్తూ వచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రజా సేవ చేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ సమయం వచ్చింది. తెలంగాణలో గులాబీ జెండా ఎగరేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఆనాడు యుక్త వయసులో ఎంత ఉత్సాహంగా వున్నారో..ఇప్పుడు మళ్లీ దే జోష్‌లో గులాబీ జెండాను మళ్లీ వరంగల్‌లో రెపరెపలాడించాలని చూస్తున్నారు. పధకాలు రచిస్తున్నారు. ఎందుకంటే బిఆర్ఎస్ అదినేత, తెలంగాణ జాతిపిత, తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసిఆర్ చెప్పిన ఆదేశాలతో అనేక విజయాలు పార్టీకి అందించిన నాయకుడు నన్నపనేని నరేందర్. ఇప్పుడు మళ్లీ తెలంగాణ ప్రజలకు గులాబీ జెండా నీడ కావాల్సిన సమయం వచ్చింది. పదేళ్ల పాటు కేసిఆర్ పాలనతో కరువు అనే మాట వినపడకుండా, కనపడకుండా తెలంగాణ దాటి పారిపోయింది. గులాబీ జెండాను చూసి తీరం దాటి పోయింది. మళ్లీ కాంగ్రెస్ వచ్చింది. అరవై ఏళ్లపాటు ఉమ్మడి పాలనలో తెలంగాణను కాల్చుకుతిన్న కరువు మళ్లీ తిష్టవేసుకొని కూర్చున్నది. ఇది వచ్చిన కారువు కాకపోయినా, కాంగ్రెస్ తెచ్చిన కరువే అయినా తెలంగాణలో మళ్లీ పాగా వేసింది. రైతులను ఆగమాగం చేస్తోంది. సాగు నీరు, తాగు నీరుకు దిక్కులేకుండా చేస్తోంది. ఈ సమయంలో మళ్లీ గులాబీ జెండా కనిపిస్తే గాని కరువు తెలంగాణ నుంచి పారిపోదు. తెలంగాణ వైపు చూడాలంటే భయపడదు. అందువల్ల మళ్లీ తెలంగాణలో పదేళ్ల కేసిఆర్‌పాలన రావాలి.ప్రజలు సుఖ సంతోషాలతో బతకాలి అంటున్న నన్నపనేని నరేందర్, నేటిధాత్రి ఎడిటర్ కట్టారాఘవేంద్రరావుతో మాట ముచ్చట..తన మనసులో మాట...

హైదరాబాద్, నేటిధాత్రి:

నన్నపనేని నరేందర్ చిన్న వయసులోనే రాజకీయాల్లో అడుగు పెట్టారు. తొలి సారి ఎన్నికల ప్రక్రియలోనే ఆయన అఖండ విజయం సాధించారు. అది కూడా ఇండిపెండెంటుగా గెలిచిన తన నాయకత్వ పటిమ ఎంత గట్టిదో 21 ఏళ్ల వయసులోనే చూపించారు. వరంగల్‌లో వున్న సూపర్ బజార్ కోఆపరేటివ్ సొసైటి ఎన్నికల్లో పోటీ చేసిన తొలిసారే ఘన విజయం సాదించారు. ఇండిపెండెంటుగా డైరక్టర్ అయ్యారు. అలా 1993లో రాజకీయ ప్రవేశం చేసిన నన్నపనేని అప్పటి తెలుగుదేశంపార్టీలో చేరారు. కీలక భాద్యతలు నిర్వర్తించారు. పార్టీ కమిటిలో కార్యవర్గ సభ్యుడుగా కీలక భాద్యతలు నిర్వర్తించారు. అదే సమయంలో తెలంగాణ ఉద్యమం ఊపందుకున్నది. అప్పటికే కార్పోరేటర్‌గా వున్న నన్నపనేని తెలంగాణ ఉద్యమంలో బాగస్వామ్యం కావాలనుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి అంకితం కావాలనుకున్నారు. అరవై ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంతో తాను ఒక తురుపు ముక్క కావాలనుకున్నారు. తెలంగాణ అస్థిత్వం కోసం పోరాటం చేయాలనుకున్నారు. దాంతో బిఆర్ఎస్ అదినేత కేసిఆర్‌ను కలిసి బిఆర్ఎస్‌లో చేరారు. తనతోపాటు మరో ఇద్దరు కార్పోరేటర్లతో కలిసి వెళ్లి తెలంగాణ భవన్‌లో కేసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. అందుకు మాజీ ఎంపి. వినోద్ కుమార్, నరేందర్‌కు అత్యంత సన్నిహితుడైన దివంగత నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డిలతో వెళ్లి పార్టీలో చేరారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. ఉద్యమ సమయంలో వచ్చిన ఆర్టీసి ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుబంద ఆర్టీసి కార్మిక సంఘం టిఎంయూను గెలిపించడంలో నన్నపనేని కీలక భూమిక పోషించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అప్పుడున్న 8 బస్సు డిపోల్లోనూ అన్నీ చోట్ల టిఎంయు జెండా ఎగుర వేయడంలో నన్నపనేనిదే కీలక పాత్ర. నన్నపనేని నరేందర్ నాయత్వ పటిమను చూసిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, కేటిఆర్ ఆశీర్వాదంతో 2014 ఎన్నికల్లో

పూర్తి వార్త 12లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

TQRCG



నిర్భయమైన నిర్మల నిజంకోసం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 22-11-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 206 రూ॥ 6.00



సవాళ్లనే సవాల్ చేస్తా!

- దేశ సామర్థ్యాన్ని చాటేందుకు పరిమితులను అధిగమించాలి
- 12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- సెమీకండక్టర్, అంతరిక్ష రంగాల్లో భారత్ ముందడుగు
- ఐఐటీ ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో ప్రధాని మోదీ

ఖరగ్‌పూర్, నేటిధాత్రి:

సవాళ్లను చూసి వెనకడుగు వేయడం తన స్వభావం కాదని, సవాళ్లనే సవాల్ చేస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని దేశ తొలి ఐఐటీ ఖరగ్‌పూర్ 75వ వార్షికోత్సవం (ప్లాటినం జూబ్లీ) వేడుకల్లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశాభివృద్ధికి ఆలోచనల్లోని పరిమితులను అధిగమించడం అవసరమని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను నిర్బంధించిన ప్రాంతంలోనే ఐఐటీ ఖరగ్‌పూర్ నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. 75 ఏళ్ల ప్రయాణంలో ఈ సంస్థ దేశ సాంకేతిక విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు విశేష సేవలందించిందని ప్రశంసించారు. అంతరిక్ష, అణుశక్తి, సమాచార సాంకేతిక రంగాల్లో ఐఐటీ పూర్వ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని తెలిపారు.

గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పించిందని, పేదలను సాధికారులుగా మార్చేందుకు చర్యలు తీసుకుందని మోదీ అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం గత 12--13 ఏళ్లలో దేశంలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు.

సెమీకండక్టర్ రంగంలో ఆలస్యమైందంటూ విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గకుండా మిషన్ ప్రారంభించామని, ప్రస్తుతం భారత్ చిప్‌ల ఎగుమతులు చేసే స్థాయికి చేరుతోందని చెప్పారు. అంతరిక్ష రంగాన్ని యువతకు అందుబాటులోకి తీసుకురావడంతో ప్రైవేటు సంస్థలు, స్టార్టప్‌లకు కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని వివరించారు.

రాబోయే రెండు దశాబ్దాలు విద్యార్థుల భవిష్యత్తుతో పాటు దేశాభివృద్ధికి కీలకమని మోదీ పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు 'దేశమే ప్రథమం' అనే స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఐఐటీ 75 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ స్మారక వెండి నాణేన్ని ఆవిష్కరించారు. 'వికసిత్ భారత్ కోసం 75 గొంతుకలు' కార్యక్రమంలో భాగంగా 75 మంది విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల ఆవిష్కరణలు, పరిశోధనలు, అంకుర సంస్థల నమూనాలను పరిశీలించారు.

ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం

- ప్రత్యేక వెబ్‌సైట్‌ను త్వరలోనే అందుబాటులోకి తేవాలని కమిటీ నిర్ణయం
- కేశవరావు అధ్యక్షతన గుర్తింపు కమిటీ సమావేశం



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని గుర్తింపు కమిటీ నిర్ణయించింది. శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇప్పటివరకు చేపట్టిన గుర్తింపు ప్రక్రియపై సమీక్షించి, యూనివర్సిటీలు, కళాకారులు, సబ్బండ వర్గాలతో జరిపిన సంప్రదింపుల వివరాలపై చర్చించారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రత్యేకంగా రూపొందిస్తున్న వెబ్‌సైట్‌ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. వెబ్‌సైట్ ప్రారంభ గడువు, తదుపరి కార్యాచరణపై చర్చించారు. పురోగతిని సమీక్షించేందుకు త్వరలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్‌రెడ్డి, శ్యామ్ మోహన్ పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ ఇంజినీర్!

- విద్యుత్ చౌర్యం కేసులో చర్యలు ఆపేందుకు డబ్బుల డిమాండ్
- రూ.35 వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

హైదరాబాద్, నేటిధాత్రి:

విద్యుత్ చౌర్యం కేసులో చర్యలు తీసుకోకుండా ఉండేందుకు లంచం తీసుకున్న విద్యుత్ శాఖ సబ్ ఇంజినీర్ జి. సంతోష్ ఆనంద్‌ను ఏసీబీ అధికారులు శనివారం పట్టుకున్నారు. గాంధీనగర్ సెక్షన్‌లో పనిచేస్తున్న ఆయన మొదట రూ.50 వేలు డిమాండ్ చేసి, రూ.35 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏసీబీ తెలిపింది. ఫిర్యాదుదారుడి ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

కాంగ్రెస్ ఖేల్ ఖతం.. బీఆర్ఎస్‌దే అధికారం!

తెలంగాణ భవన్‌లో రోజూ చేరికలే మార్పునకు సంకేతం



- అన్ని సర్వేల్లోనూ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని స్పష్టమవుతోంది
- రేవంత్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది
- నీళ్లు, కరెంటు, వైద్యం, విద్య.. అన్ని రంగాల్లో వైఫల్యం
- ఖైరతాబాద్ కాంగ్రెస్ నేతలకు గులాబీ కండువాలు కప్పిన హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ వని అయిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ప్రతిరోజూ జరుగుతున్న ఇతర పార్టీల నాయకుల చేరికలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఖైరతాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, శ్రీనాథ్‌తో పాటు పలువురు నాయకులకు శనివారం తెలంగాణ భవన్‌లో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

సర్వేల్లో బీఆర్ఎస్‌కే అనుకూలత

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, ఏ సంస్థ సర్వే చేసినా ఇదే విషయం వెల్లడవుతోందని హరీశ్‌రావు అన్నారు. పార్టీ మారిన దానం నాగేందర్‌ను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించిందని, త్వరలోనే ఎన్నికలు రాబోతున్నాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మరో ఎమ్మెల్యే పనులు జరగాలంటే 20 శాతం లంచం ఇవ్వాల్సి వస్తోందని చెబుతున్నారని ఆరోపించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేల విమర్శలతో అసహనానికి గురవుతున్న ముఖ్యమంత్రి నియంత్రణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు.

హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ

కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగర ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని హరీశ్‌రావు అన్నారు. గతంలో సూపర్ స్టార్ రజనీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నానా, న్యూయార్క్‌లో ఉన్నానా అన్నట్లుగా నగరం అభివృద్ధి చెందిందని ప్రశంసించారని గుర్తుచేశారు. ప్రస్తుత పాలనలో నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలను తీసుకొచ్చి నగరానికి నీటి సరఫరా చేశామని, ఉచిత నల్లా నీరు అందించామని చెప్పారు. ఇప్పుడు రోజుకు వేలాది వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపు, విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

పరిశ్రమలకు పాలనాపరమైన నిర్లక్ష్యం

రాష్ట్రంలో రెండేళ్లుగా పరిశ్రమలు, ఐటీ శాఖలకు పూర్తిస్థాయి కార్యదర్శులు లేరని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమైన శాఖలకు ఇన్‌ఛార్జి అధికారులతో పాలన ఎలా సాగుతుందని ప్రశ్నించారు. గత ఏడాది నిర్వహించిన తెలంగాణ రైజింగ్ కార్యక్రమం ద్వారా ఎన్ని పరిశ్రమలు వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో చెత్త సమస్య, తాగునీటి కొరత, దోమల బెడద పెరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. నగరాన్ని నిర్వహించలేని ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ గురించి మాట్లా డటం విడ్డూరంగా ఉందన్నారు.

వైద్య రంగం నిర్వీర్యం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 300 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి 147 రకాల వైద్య పరీక్షలు అందించామని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం బస్తీ దవాఖానాల్లో మందులు కూడా అందుబాటులో లేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పథకాలు నిలిచిపోయాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తగ్గుతోందని విమర్శించారు. ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం, ప్రారంభం తర్వాత వాటి నిర్వహణపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదన్నారు. సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యుల కొరత ఉందని పేర్కొన్నారు.



విద్య, ఉద్యోగాల్లో హామీలేవీ నెరవేరలేదు

విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ బాగుంటే ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు కార్పొరేట్ పాఠశాలల నిర్వహణలో ఎందుకు ముందుకు వస్తున్నారని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని, రెండు లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఖర్చు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం రూ.600 కోట్లు కూడా విడుదల చేయలేదని ఆరోపించారు.


పెన్షన్లపై నిలదీత

బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే సమయానికి రాష్ట్రంలో 43 లక్షల పెన్షన్లు ఉండేవని, తమ పాలనలో మరో 17 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేశామని హరీశ్‌రావు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు లక్షల పెన్షన్లు తొలగించి, మరో నాలుగు లక్షలు కొత్తగా ఇచ్చిందని, మొత్తంగా అదనంగా సాధించిందేమీ లేదని విమర్శించారు. రూ.4 వేల పెన్షన్ హామీతో అవ్వాతాతలను మోసం చేశారని ఆరోపించారు.

కేంద్రం వివక్ష.. తెలంగాణకు అన్యాయం

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి తెలంగాణను ఇబ్బందుల్లోకి నెడుతున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడినా కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి సాయం చేయలేదని, కరువు బృందాలను కూడా పంపలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం సాయం చేస్తూ కరువు బృందాలను పంపిందని, తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపిందని ఆరోపించారు. బడే భాయ్, చోటే భాయ్ రాజకీయ బంధానికి తెలంగాణ బలవుతోందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలంతా మళ్లీ కేసీఆర్ నాయకత్వం వైపు చూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు.

వరంగల్ వేదికగా బీఆర్ఎస్ జన చైతన్య గర్జన!



- కేసీఆర్ ఉద్యమ ప్రస్థానానికి వేదికైన కేడీసీ గ్రౌండ్‌లో రేపు సభ
- కేటీఆర్ రాకతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- వేలాదిగా తరలిరావాలని ఎర్రబెల్లి, వినోద్‌కుమార్ పిలుపు

వరంగల్, నేటిధాత్రి:

హనుమకొండ కేడీసీ గ్రౌండ్ వేదికగా ఆదివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ జన చైతన్య సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్న ఈ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు.

శనివారం సభా ప్రాంగణాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు పరిశీలించారు. 2001లో ఇదే వరంగల్ గడ్డపై కేసీఆర్ నిర్వహించిన భారీ బహిరంగ సభ తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిందని గుర్తుచేశారు. నాడు ఉద్యమానికి నూతన ఉత్తేజాన్ని అందించిన అదే ప్రాంగణంలో ఇప్పుడు జన చైతన్య సభ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు. ఈ సభకు మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తో పాటు మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రిలో పసికందు కిడ్నాప్ కలకలం!

హైదరాబాద్, నేటిధాత్రి:

సికింద్రాబాద్ గాంధీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏడు రోజుల పసికందు కిడ్నాప్ కలకలం రేపింది. పసికందును కిడ్నాప్ చేసి రూ.లక్షకు విక్రయించిన ముఠా గుట్టును పోలీసులు గంటల వ్యవధిలోనే రట్టు చేశారు. ఈ ఘటనలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి చిన్నారిని స్వాధీనం చేసుకున్నారు.

బీహార్‌కు చెందిన ఓ మహిళ ఏడు రోజుల క్రితం గాంధీ ఆస్పత్రిలో ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆమెకు ఇది మూడో కాన్పు. వరుసగా ముగ్గురు ఆడపిల్లలు పుట్టడంతో ఆర్థిక ప్రయోజనాల పేరుతో



ఓ ముఠా ఆమెను సంప్రదించింది. ముగ్గురు ఆడపిల్లలు ఉంటే డబ్బులు వస్తాయని నమ్మించి పసికందును తీసుకెళ్లింది. అనంతరం చిన్నారిని రూ.లక్షకు విక్రయించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో రంగంలోకి దిగి గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. సికింద్రాబాద్ డీసీపీ ఆధ్వర్యంలో పోలీసులు ఈ కేసును ఛేదించారు.



కాళోజీ కళాక్షేత్రం.. కళా సాంస్కృతిక కార్యక్రమాలకే!



- ప్రభుత్వ కార్యాలయాల తరలింపునకు సీఎం రేవంత్‌రెడ్డి నిరాకరణ
- కాళోజీ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి కార్యక్రమాలు ఖరారు చేయాలని కలెక్టర్‌కు ఆదేశం

హనుమకొండ, నేటిధాత్రి:

ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారకంగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కళాక్షేత్రంలోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తున్నారనే వార్తలపై స్పందించిన సీఎం.. ఎలాంటి కార్యాలయాలను అక్కడ ఏర్పాటు చేయవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌కు స్పష్టం చేశారు. కాళోజీ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి కళాక్షేత్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను ఖరారు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

తుఫాన్ ముప్పు.. రైతుకు దెబ్బ!



- కల్లాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనాలి: హరీశ్‌రావు
- గతేడాది 30 లక్షల టన్నులు.. ఈసారి లక్ష టన్నులూ కొనలేదు
- గ్రేడింగ్ పేరుతో 70 కొనుగోలు కేంద్రాల మూసివేత
- సన్న వడ్ల బోనస్‌పై జీవో ఇవ్వాలి.. కొనుగోళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి

సిద్దిపేట, నేటిధాత్రి:

తుఫాన్ ముప్పు పొంచి ఉన్నందున కల్లాల్లోని ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతేడాది ఇదే సమయానికి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి లక్ష టన్నులు కూడా దాటలేదని విమర్శించారు.

సిద్దిపేట జిల్లా పెద్దకోడూరు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతుల సమస్యలు తెలుసుకున్నారు. గ్రేడింగ్ పేరుతో జిల్లాలో 70 కొనుగోలు కేంద్రాలను మూసివేయడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు రూ.461 వరకు నష్టపోతున్నారని తెలిపారు.

కొనుగోలు కేంద్రంలో 63 మంది రైతులు పడిగాపులు కాస్తున్నా కొద్దిమంది ధాన్యానికే కాంటా వేశారని అన్నారు. తుఫాన్ హెచ్చరికలున్నా టార్పాలిన్లు అందించకపోవడం దారుణమని మండిపడ్డారు.

సన్న వడ్ల బోనస్‌పై ఇప్పటికీ జీవో విడుదల చేయలేదని విమర్శించారు. మూసివేసిన కేంద్రాలను వెంటనే తెరిచి, ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని, కొనుగోళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

స్వర్ణోత్సవ శోభలో కొత్తగూడెం మైనింగ్ కాలేజ్

- 50 ఏళ్ల ప్రస్థానంపై జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు
- ప్రపంచంలోని టాప్-5 ఎర్త్ సైన్స్ యూనివర్సిటీల్లో నిలపడమే లక్ష్యం
- విద్యారంగంలో తెలంగాణ ఖ్యాతి పెంచుతాం: మంత్రి తుమ్మల



కొత్తగూడెం, నేటిధాత్రి:

కొత్తగూడెం మైనింగ్ కాలేజ్ 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా యూనివర్సిటీలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సింగరేణి, ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల పూర్వ విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, విద్యాసంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో జరిగిన ఈ వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ మైనింగ్ ఇంజనీరింగ్ రంగంలో ఎంతోమంది నిపుణులను కొత్త గూడెం కాలేజ్ అందించిందని గుర్తుచేశారు. ఇక్కడ చదివి దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో పనిచేస్తున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక స్ఫూర్తిదాయకమన్నారు.

విద్యారంగంలో తెలంగాణ ఖ్యాతిని పెంచేలా కొత్తగూడెం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేశామని, గిరిజన ప్రాంతంలో ఈ వర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు.

ఖనిజ సంపదకు నిలయమైన భద్రాద్రి కొత్తగూడెంలో అత్యాధునిక ప్రయోగశాలలు, పరిశోధన సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోని ఐదు అత్యుత్తమ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీల్లో కొత్తగూడెం వర్సిటీని నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల వెల్లడించారు.



నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 22-11-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 206 రూ॥ 6.00





కరీంనగర్ వేదికగా కమలం కదనభేరి

23న నితిన్ నబిన్ మహా పాదయాత్ర





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888





- సర్‌పై ప్రతిపక్షాల ప్రచారానికి చెక్ పెట్టేందుకే
- “లోక్‌తంత్ర బచావో” నినాదంతో బీజేపీ ఎదురుదాడి
- జాతీయ స్థాయిలో బహుముఖ వ్యూహం
- రేవంత్ దూకుడుకు కమలం కౌంటర్
- ఉత్తర తెలంగాణపై బీజేపీ ప్రత్యేక గురి
- ఆరుగ్యారంటీల అమలుపై రేవంత్‌ను ఇరుకునపెట్టే వ్యూహం
- కాంగ్రెస్ అంతర్గత వైరుధ్యాలే ఆయుధం

హైదరాబాద్, నేటిధాత్రి:
బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ నెల 23 (సోమవారం) మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్‌కు చేరుకుని, పార్టీ నిర్వహించే మహా పాదయాత్రలో పాల్గంటారు. నవంబర్ 23న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. కరీంనగర్ వైశ్యా భవన్ వద్ద పాదయాత్ర ప్రారంభమై, టవర్ సర్కిల్ మరియు శాస్త్రీరోడ్ మీదుగా కమాన్ వరకు సుమారు 2కిలోమీటర్ల మేర కొనసాగుతుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్‌తో పాటు ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గంటారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం నినాదం

బీజేపీ వర్గాలు మరియు వార్తా కథనాల ప్రకారం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) విషయంలో కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి పార్టీలు రాజ్యాంగ సంస్థలపై చేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఈ మహా పాదయాత్ర నిర్వహిస్తున్నా రు. “ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకత్వాన్ని పాతరేద్దాం” అనే నినాదంతో బీజేపీ ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని, ప్రతిపక్షాలు ప్రజల్లో లేనిపోని భయాందోళనలు సఅష్టిస్తున్నాయని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజలకు వివరించడం ఈ యాత్ర ముఖ్యఉద్దేశం. రాష్ట్రంలో పార్టీ శ్రేణులను ఉత్సాహపరచడం, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యాలలో భాగమని పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పాదయాత్రకు హైదరాబాద్ లేదా వరంగల్ కంటే కరీంనగర్‌ను ఎంచుకోవడం వెనుక బలమైన స్థానిక, సంస్థాగత కారణాలు ఉన్నాయి. కరీంనగర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సొంత పార్లమెంట్ నియోజకవర్గం. జాతీ య అధ్యక్షుడిగా నితిన్ నబిన్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో, సుమారు లక్ష మందితోభారీ జనసమీకరణ చేసి యాత్రను విజయవంతం చేసే బలమైన యంత్రాంగం ఇక్కడ పార్టీకి అందుబాటులో ఉంది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్‌లతో పాటు బలమైన స్థానిక నాయకత్వం ఉండటం వల్ల భారీ ర్యాలీలు, పాదయాత్రల నిర్వహణ పార్టీకి సులభతరమవుతుంది. హైదరాబాద్‌పై ఇప్పటికే పార్టీకి పట్టు ఉన్నందున, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పార్టీని మరింత విస్తరించడానికి, బూత్ స్థాయి నుంచి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికికరీంనగర్‌ను కీలక కేంద్రంగా బీజేపీ భావిస్తోంది. ఈ ప్రచారం కేవలం ఒక్క నగరానికే పరిమి తం కాలేదు; ఉదాహరణకు, నవంబర్ 25న సిద్దిపేటలో నిర్వహించే మహా పాదయాత్రలో కేం ద్ర మంత్రి జేపీ నడ్డా పాల్గంటున్నారు. ఇలా వివిధ ప్రాంతాల్లో కీలక నేతలతో యాత్రలు నిర్వ హిస్తున్న క్రమంలోనే కరీంనగర్‌కు నితిన్ నబిన్ వస్తున్నారు.

అన్ని జిల్లాల్లో పాదయాత్రలు

బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన ప్రణాళిక ప్రకారం, ఈ ‘మహా పాదయాత్ర’ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లోనూ కొనసాగుతోంది; ఖమ్మం జిల్లాను విస్మరించడం లేదని పార్టీ వర్గాల సమాచారం ద్వారా తెలుస్తోంది. అయితే, జాతీయ స్థాయి అగ్రనేతల పర్యటనల విషయంలో పార్టీ వ్యూహాత్మకంగా కొన్ని ప్రధాన కేంద్రాలను ఎంచుకుంటోంది. ఖమ్మం జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ పై అవగాహన కల్పించేందుకు తెలంగాణ బీజేపీ చేపట్టిన ఈ ప్రచారంలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ స్థానిక నాయకత్వం ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు వెల్లడించిన వివరాల ప్రకారం, జాతీయ అగ్రనేతలు పాల్గనే ప్రధాన పాదయాత్రలను రాష్ట్రంలోని ఐదు ముఖ్య పట్టణాల్లో నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గనగా, నవంబర్ 23న కరీంనగర్‌లో నితిన్ నబిన్, నవంబర్ 25న సిద్దిపేటలో జేపీ నడ్డా పాల్గొంటున్నారు. ఈ ఐదు ప్రధాన కేంద్రాల జాబితాలో దక్షిణ లేదా తూర్పు తెలంగాణలోని మిగిలిన ప్రాంతాల షెడ్యూల్‌ను పార్టీ దశలవారీగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఖమ్మం జిల్లాలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పర్యటనకు సంబంధించి ఎలాంటి అధికారిక షెడ్యూల్ విడుదల కాలేదు.

చిన్నవయసులోనే పార్టీ అధ్యక్షపదవి

నితిన్ నబిన్ 2026 జనవరి 20న 45 సంవత్సరాల వయసులో బీజేపీ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. జేపీ నడ్డా తర్వాత పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన, గత పది నెలల కాలంలో పార్టీ సంస్థాగత బలోపేతంపై ప్రధానంగా దఅష్టి సారించారు. జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం ద్వారా పార్టీలో తరాల మార్పును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు. 2026 మార్చిలో బీహార్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2026 సెప్టెంబర్–అక్టోబర్ నెలల్లో నెలరోజుల పాటు ‘సేవా సంకల్ప్ అభియాన్’ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే ఎన్డీయే ప్రభుత్వ 12 ఏళ్ల విజయాలపై ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి తీసుకెళ్లారు. అధ్యక్షుడిగా బా ధ్యతలు చేపట్టిన తర్వాత పశ్చిమ బెంగాల్, అసోం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2027లో జరగనున్న ఉత్తరప్రదేశ్ ఎన్నికల కోసం క్షేత్రస్థాయిలో పార్టీ కమిటీలతో సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు కరీంనగర్ పాదయాత్ర వంటి కార్యక్రమాలతో పార్టీ శ్రేణులను ముందుండి నడిపిస్తున్నారు. జాతీయ అధ్యక్ష పదవికి ఎంపికవ డానికి ఆయన గత పనితీరే ప్రధాన కారణమని ఎన్‌డీటీవీ విశ్లేషించింది. బీహార్‌లో వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, 2023 ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఇన్‌చార్జ్‌గా అనూహ్య విజయాన్ని అందించడం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో 11 స్థానాలకు గా ను 10 స్థానాలను గెలిపించడం ఆయన రాజకీయ వ్యూహచతురతకు నిదర్శనంగా నిలిచాయి.

కుటుంబ నేపథ్యం

నితిన్ నబిన్ సిన్హా 1980 మే 23న జన్మించి, 12వ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం తండ్రి మరణంతో 2006లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. బీహార్‌లో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసి, 2026 జనవరిలో బీజేపీ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా ఎదిగారు. ఆయన రాంచీలో (నాటి ఉమ్మడి బీహార్, ప్రస్తుత జార్ఖండ్) బీజేపీ సీనియర్ నేత, పాట్నా వెస్ట్ మాజీ ఎమ్మెల్యే నబిన్ కిషోర్ ప్రసాద్ సిన్హా, మీరా ఎ న్హా దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుంచీ రాజకీయ వాతావరణంలో పెరిగారు. 1996లోపాట్నాలోని సెయింట్ మైఖేల్స్ హైస్కూల్ నుంచి 10వ తరగతి (సీబీఎస్ఈ) పూర్తి చేశారు. 1998లో న్యూఢిల్లీలోని సీఎస్‌కేఎం పబ్లిక్ స్కూల్ నుంచి 12వ తరగతి (ఇంటర్మీడియట్) పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత చదువులకు బదులుగా సామాజిక సేవ, ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ విద్యార్థి విభాగమైన ఏబీవీపీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గన్నారు.

తొలి విజయం

2006లో తన తండ్రి మరణాంతరం పాట్నా వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏర్పడిన బంకిపూర్ అసెంబ్లీ స్థానం నుంచి 2010, 2015, 2020, మరియు 2025 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి మొత్తం ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భారతీయ జనతా యువమోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శిగా (2010–2016), బీహార్ రాష్ట్ర అధ్యక్షుడిగా (2016–2019) పనిచేశారు. సిక్కిం పార్టీ ఇన్‌చార్జ్‌గా, అలాగే ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జ్‌గా 2023 అ సెంబ్లీ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి భారీ విజయాలు అందించడంలో కీలక పాత్ర పోషిం చారు. నితీష్ కుమార్ నేతఅత్వంలోని బీహార్ ప్రభుత్వంలో 2021-2022 మధ్య రోడ్డు నిర్మాణ శాఖ మంత్రిగా, ఆ తర్వాత 2024-2025 కాలంలో రోడ్డు నిర్మాణం, పట్టణాభివఅద్ధి ఉ గఅహనిర్మాణం, న్యాయ శాఖ వంటి కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. 2025 డిసెంబర్ 14న బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన ఆయన, 2026 జనవరి 20న 45 ఏళ్ల వయసులో ఏకగ్రీవంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2026 ఏప్రిల్‌లో రాజ్యసభ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు. 2025 డిసెంబర్ 14న బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన ఆయన, 2026 జనవరి 20న 45 ఏళ్ల వయసులో ఏకగ్రీవంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2026 ఏప్రిల్‌లో రాజ్యసభ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు.

కాక్రోచ్ జనతాపార్టీకి కౌంటర్ వ్యూహాలు

అభిజీత్ దీప్కే నేతఅత్వంలోని కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన యువత ఉద్యమాలు, అలాగే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై రాహుల్ గాంధీ నేతఅత్వంలో ఇండియా కూటమి నవంబర్ 1, 2026న ఢిల్లీ రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీ నేపథ్యంలో, కేంద్రంలోని అధికార బీజేపీ బహుముఖ ప్రతివ్యూహాలను అమలు చేస్తోంది. ప్రతి–ప్రచార యాత్రలు. ప్రతిపక్షాల ఆందోళనలకు ధీటుగా బీజేపీ “ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం - అరాచకత్వాన్ని తొలగిద్దాం” అనేనినాదంతో దేశవ్యాప్తంగా మహా పాదయాత్రలను నిర్వహిస్తోంది. జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్వయంగా ఢిల్లీలోని చాందినీ చౌక్ (అక్టోబర్ 28), హర్యానాలోని రోహ్‌తక్ (నవంబర్ 1), కోల్‌కతా (నవంబర్ 2) వంటి ప్రాంతాల్లో పాదయాత్రలకు నాయకత్వం వహించగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జేపీ నడ్డా వంటి నేతలు వివిధ రాష్ట్రాల్లో ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. యువతలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పెంచుకుంటున్న ప్రభావాన్ని, కాంగ్రెస్ దూకుడును ఎదుర్కొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, జాతీయ ఆఫీస్ బేరర్లతో నవంబర్ 27–28, 2026 తేదీల్లో ఢిల్లీ ఎన్సీఆర్‌లో రెండు రోజుల ప్రత్యేక వ్యూహాత్మక సమావేశాన్ని బీజేపీ నిర్వహిస్తోంది. గతంలో సీజేపీ ఉద్యమాల ఒత్తిడితో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిన నేపథ్యంలో, విద్యా సంస్కరణలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వ చర్యలను యువతకు వివరించేందుకు పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయిలోకి పంపిస్తోంది.

ప్రతిపక్షాలపై ఎదురుదాడులు

ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ (సర్) పారదర్శకంగా జరుగుతోందని, ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ రాజ్యాంగ సంస్థలను బద్నాం చేస్తోందని నితిన్ నబిన్, జేపీ నడ్డా వంటి నేతలు విమర్శిస్తున్నారు. నవంబర్ 1న రాంలీలా మైదానంలో ప్రతిపక్షాలు ర్యాలీ నిర్వహించడాన్ని లక్ష్యంగా చేసుకుని, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల అంశాన్ని బీజేపీ తెరపైకి తెచ్చి కాంగ్రెస్‌పై రాజకీయ దాడిని తీవ్రతరం చేసింది. పండుగ సీజన్‌లో ప్రతిపక్షాల ర్యాలీల వల్ల ఢిల్లీవ్యాపారులకు రూ. 10,000 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వ్యాపార సంఘాలు చేసిన ఆందోళనలకు బీజేపీ మద్దతు పలుకుతూ, ప్రతిపక్షాల నిరసనలు ప్రజల జీవనోపాధికి ఆటంకం కలిగిస్తున్నాయని ప్రచారం చేస్తోంది. రాహుల్ గాంధీ సోషల్ మీడియా రీల్స్ మరియు వీధి పోరాటాలకుకౌంటర్‌గా, బీజేపీ కార్యకర్తలు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలోని వైరుధ్యాలను ప్రజలకు వివరిస్తున్నారు.

రేవంత్ దూకుడుకు ప్రతి వ్యూహాలు

అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, మహిళలు, రైతులు, బలహీన వర్గాలకు ఇచ్చిన ఆర్థిక హామీలను ప్రభుత్వం విస్మరించిందని బీజేపీ విస్తఅతంగా ప్రచారం చేస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పోస్టర్లు, ధర్నాల ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచే వ్యూహాన్ని అనుసరిస్తోంది. తెలంగాణలో బీజేపీకి రాజకీయంగా ఉనికి లేదని, తమ పోటీ బీఆర్ఎస్‌తోనేనని రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను తిప్పికొట్టేందుకు బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణపై ప్రత్యేక దఅష్టి పెట్టింది. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను ప్రజల్లోనే తిప్పికొట్టేందుకు జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ (కరీంనగర్), జేపీ నడ్డా (సిద్దిపేట), అమిత్ షా వంటి అగ్రనేతలు రాష్ట్రంలో మహా పాదయాత్రలు, బహిరంగ సభలు నిర్వహిస్తూ కేడర్‌లో ఉత్సాహం నింపుతున్నారు. జాతీయ స్థాయిలో భారత ఆర్థిక వ్యవస్థపై రా హుల్ గాంధీ విమర్శలు చేస్తుండగా, మరోవైపు 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని (వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా) రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ జాతీయ స్థాయిలో ఆయుధంగా వాడుకుంటోంది. కాంగ్రెస్ ముఖ్యమంత్రే మోదీ ప్రభుత్వ ఆర్థిక ప్రగతిని అంగీకరించారని బీజేపీ అధికార ప్రతినిధులు రాహుల్ గాంధీని ఇరు కున పెడుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతూ, రాష్ట్రంలోని హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వంటి నేతలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. సనాతన ధర్మ పరిరక్షణ నినాదంతో మెజారిటీ ఓటు బ్యాంకును ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సమన్వయంతో పనిచేస్తూ, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దఅష్టి సారించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పట్టు బిగించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.



నిజాన్ని నిర్భయంగా నిక్కచ్చిగా రాయడమే

22 ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 22-11-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 206 రూ॥ 6.00



- A counter-offensive to check the opposition's narrative
- BJP launches a campaign under the slogan "Loktantra Bachao"
- A multi-pronged strategy at the national level
- BJP counters Revanth Reddy's aggressive political stance.
- Special focus on North Telangana
- A strategy to corner Revanth Reddy over the implementation of the 'Six Guarantees'.
- Leveraging the internal contradictions within the Congress party.

Hyderabad, NetiDhathri :
BJP national leader Nitin Nabin will arrive in Karimnagar on the 23rd of this month (Monday) at 12:00 PM to participate in a 'Maha Padayatra' organized by the party. He is scheduled to reach Hyderabad at 11:00 AM on November 23rd, from where he will travel by helicopter to the Karimnagar Collectorate helipad, arriving at 12:00 PM. The 'Padayatra' will commence at the Vysya Bhavan in Karimnagar and cover a distance of approximately 2 kilometers, passing through Tower Circle and Shastri Road, ending at the 'Kaman' (arch/gateway). The event will see the participation of BJP State President N. Ramchander Rao, Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar, State In-charge Sunil Bansal, and other key party leaders.

Slogan: "Let's Protect Democracy"

According to BJP sources and media reports, this Maha Padayatra (grand foot march) is being organized to counter the "malicious propaganda" allegedly spread by the Congress and the INDIA alliance parties regarding the Special Intensive Revision (SIR) of the electoral rolls. The BJP has launched this campaign under the slogan, "Let's Protect Democracy – Bury Anarchy." BJP leaders assert that the electoral roll revision process, conducted by the Election Commission, is transparent and that the opposition parties are creating unnecessary fear and anxiety among the public. A primary objective of this march is to clarify the facts to the people. Party sources further indicated that the initiative aims to energize the party cadre across the state and strengthen the organization, starting from the booth level. The choice of Karimnagar—rather than Hyderabad or Warangal—as the starting point for the Padayatra is driven by significant local and organizational factors; Karimnagar is the parliamentary constituency of Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar. With Nitin Nabin set to visit Karimnagar for the first time in his capacity as national president, the party has a robust organizational framework in place to mobilize a massive crowd—estimated at around one lakh people—to ensure the success of the event. The presence of a strong local leadership, including the Mayor and Deputy Mayor of the Karimnagar Municipal Corporation, makes it easier for the party to organize large-scale rallies and padyatras (foot marches). Given its established influence in Hyderabad, the BJP views Karimnagar as a pivotal hub to further expand its footprint across the districts of Northern Telangana and to invigorate its cadre, starting from the booth level. This campaign is not confined to a single city; for instance, Union Minister JP Nadda is scheduled to participate in a maha padyatra (grand foot march) in Siddipet on November 25. It is as part of this broader initiative—which involves key leaders conducting such marches across various regions—that Nitin Nabin is visiting Karimnagar.

Padayatras across All Districts

According to the plan announced by the BJP state leadership, the 'Maha Padayatra' (grand foot march) is being conducted across all districts in the state; party sources indicate that Khammam district has not been overlooked. However, the party is strategically selecting specific key centers for visits by top-tier national leaders. As part of a campaign initiated by the Telangana BJP to raise awareness about the revision of electoral rolls, padayatras are being organized in every district—including Khammam and Bhadradri Kothagudem—under the guidance of local leadership. State party president N. Ramchander Rao stated that the party has decided to hold major padayatras, featuring top national leaders, in five key towns across the state. In this regard, Union Home Minister Amit Shah participated in the event in Hyderabad on November 2, while Nitin Nabin is scheduled to participate in Karimnagar on November 23, and J.P. Nadda in Siddipet on November 25. The party is expected to announce the schedule for the remaining locations—covering other parts of southern or eastern Telangana—in a phased manner. As of now, no official schedule has been released regarding a visit by a top national leader to Khammam district.

Party Presidency at a Young Age

On January 20, 2026, at the age of 45, Nitin Nabin was unanimously elected as the national president of the BJP, becoming the youngest person to hold this position in the party's history. Taking the reins from J.P. Nadda, he has focused primarily on strengthening the party's organizational structure over the past ten months. His unanimous election as national president has effectively facilitated a generational shift within the party. In March 2026, he was also elected as a member of the Rajya Sabha from Bihar. To mark Prime Minister Narendra Modi's 25 years in public service, he spearheaded a month-long nationwide campaign called 'Seva Sankalp Abhiyan' (Campaign for the Pledge of Service) during September and October 2026. Furthermore, he organized special exhibitions to showcase the achievements of the NDA government over the last 12 years, bringing these accomplishments to the public eye. Since assuming the presidency, he has been actively preparing election strategies—holding meetings with grassroots-level party committees in preparation for the assembly elections in West Bengal, Assam, Tamil Nadu, Kerala, and Puducherry, as well as the upcoming 2027 Uttar Pradesh elections. He has been leading the party ranks from the front, organizing initiatives like the 'Padayatra' (foot march) in Karimnagar to counter allegations made by the opposition regarding the revision of electoral rolls. According to an analysis by NDTV, his past performance was the primary reason for his selection as national president. His political acumen is evidenced by his five consecutive electoral victories as an MLA in Bihar, his role as the party in-charge during the 2023 Chhattisgarh Assembly elections—where he steered the party to an unexpected victory—and his success in securing 10 out of 11 Lok Sabha seats in Chhattisgarh during the 2024 general elections.

Family Background

Born on May 23, 1980, Nitin Nabin Sinha entered active politics in 2006 following the passing of his father, having completed his education up to the 12th grade. After serving as an MLA in Bihar for five terms and as a state minister, he went on to become the youngest-ever national president in the history of the BJP in January 2026. He was born in Ranchi (then part of undivided Bihar, now in Jharkhand) to Nabin Kishore Prasad Sinha—a senior BJP leader and former MLA for Patna West—and Meera Sinha. Growing up, he was immersed in a political environment from a young age. He completed his 10th grade (CBSE) at St. Michael's High School in Patna in 1996, and his 12th grade (Intermediate) at CSKM Public School in New Delhi in 1998. Thereafter, rather than pursuing higher academic studies, he dedicated himself to social service and became actively involved in the activities of the ABVP, the student wing affiliated with the RSS.

First Victory

Following his father's death in 2006, he contested the by-election for the Patna West Assembly constituency as a BJP candidate and was elected as an MLA for the first time. Subsequently, representing the Bankipur Assembly constituency—formed after the delimitation of constituencies—he won consecutive elections in 2010, 2015, 2020, and 2025, marking a total of five terms as an MLA. He served as the National General Secretary of the Bharatiya Janata Yuva Morcha (2010–2016) and as the Bihar State President of the BJP (2016–2019). In his roles as the party in-charge for Sikkim and Chhattisgarh, he played a pivotal role in securing significant electoral victories for the party during the 2023 Assembly elections and the 2024 Lok Sabha elections. In the Nitish Kumar-led Bihar government, he served as the Minister for Road Construction (2021–2022), and later, between 2024 and 2025, he held key portfolios including Road Construction, Urban Development & Housing, and Law. Appointed as the National Working President of the BJP on December 14, 2025, he assumed the position of the party's National President—elected unanimously—on January 20, 2026, at the age of 45. Following this, in April 2026, he was also elected as a member of the Rajya Sabha. Appointed as the National Executive President of the BJP on December 14, 2025, he assumed office as the party's National President—unanimously elected—on January 20, 2026, at the age of 45. Subsequently, in April 2026, he was elected as a member of the Rajya Sabha.

Counter-strategies against the 'Cockroach Janata Party'

In response to the youth-led movements initiated by the 'Cockroach Janata Party' (under the leadership of Abhijit Deepke) and the massive rally organized by the INDIA alliance—led by Rahul Gandhi—at Delhi's Ramlila Maidan on November 1, 2026 (which focused on the special comprehensive revision of the electoral rolls), the ruling BJP at the Centre has deployed a multi-faceted counter-strategy. This includes a series of counter-campaigns. To effectively counter the opposition's agitations, the BJP is organizing 'Maha Padyatras' (grand foot marches) across the country under the slogan, "Protect Democracy – Eliminate Anarchy." National President Nitin Nabin himself led these marches in areas such as Chandni Chowk in Delhi (October 28), Rohtak in Haryana (November 1), and Kolkata (November 2), while other prominent leaders—including Union Home Minister Amit Shah and J.P. Nadda—are spearheading the campaign across various states. To counter the growing influence of the 'Cockroach Janata Party' (CJP) among the youth, as well as the aggressive stance of the Congress, the BJP is organizing a special two-day strategic meeting in the Delhi-NCR region on November 27–28, 2026. The meeting will involve Prime Minister Narendra Modi, Union Ministers, and national office-bearers. Given that the Union Minister of Education, Dharmendra Pradhan, was previously forced to resign following pressure from movements led by the CJP, the party is now deploying its cadre to the grassroots level to explain the government's initiatives regarding educational reforms and employment opportunities to the youth.

Counter-attacks on the Opposition

Leaders like Nitin Nabin and JP Nadda have criticized the Congress, asserting that the voter list revision process—conducted by the Election Commission—is transparent. They argue that the Congress is maligning constitutional institutions out of fear of electoral defeat. Targeting the opposition's rally held at Ramlila Maidan on November 1, the BJP has intensified its political offensive by bringing up the 1984 anti-Sikh riots. Supporting the concerns raised by trade associations—who claim that opposition rallies during the festive season have caused a loss of Rs 10,000 crore to Delhi's business community—the BJP is campaigning on the narrative that these protests are disrupting people's livelihoods. As a counter to Rahul Gandhi's social media reels and street-level agitations, BJP workers are conducting door-to-door outreach in villages and towns, explaining to the public the contradictions in the allegations leveled by the opposition regarding the voter list revision.

Counter-strategies against Revanth's Aggressive Stance

The BJP is campaigning extensively, highlighting that even three years into its term, the Congress has failed to fully implement its "six guarantees." They allege that the government has neglected the financial assurances promised to women, farmers, and marginalized sections of society. The BJP is employing a strategy to fuel public discontent against the government by exposing its failures through targeted posters and protests across the state, including in Hyderabad. To counter Revanth Reddy's claims—that the BJP lacks a political presence in Telangana and that his party's only real competition is the BRS—the BJP's top leadership has placed a special focus on the state. Senior leaders, including J.P. Nadda (in Siddipet) and Amit Shah, have been organizing large-scale *padyatras* (foot marches) and public meetings to energize the party cadre and directly address—and refute—Revanth Reddy's allegations regarding the revision of the electoral rolls. Furthermore, the BJP is leveraging comments made by Revanth Reddy—who projected that India would grow into a $30 trillion economy by 2047 (aligning with the 'Viksit Bharat' or 'Developed India' vision)—as a political tool, even as Rahul Gandhi continues to criticize the Indian economy at the national level. BJP spokespersons are using this to corner Rahul Gandhi, pointing out that a Congress Chief Minister himself has acknowledged the economic progress achieved under the Modi government. Meanwhile, leaders like Nitin Nabin have leveled sharp accusations, alleging that the Revanth Reddy-led government is engaging in the appeasement of minorities while remaining indifferent to attacks on Hindu temples and traditions within the state. They are attempting to consolidate the majority vote bank under the banner of protecting 'Sanatana Dharma.' In the state, Union Ministers like Bandi Sanjay and G. Kishan Reddy, in coordination with state president N. Ramchander Rao, are focusing on strengthening the party from the booth level upwards. They are specifically devising strategies to tighten their grip on northern Telangana and the areas surrounding Hyderabad.

గ్రామాలలో ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలు వేస్తున్న వ్యర్థాలు

పారిశుధ్య కార్మికులకు తప్పడంలేదు అదనపు పారిశుధ్య పనులు

ఈవెంట్ మేనేజ్మెంట్లను అధికారులు కట్టడి చేయాలంటున్న గ్రామాల ప్రజలు



కరీంనగర్, నేటిధాత్రి: గ్రామీణ ప్రాంతాల్లో వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ఊరేగింపులు, ఇతర వేడుకల పేరుతో డిజేలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు చేస్తున్న హంగామా గ్రామాల పారిశుధ్యానికి సమస్యగా మారుతున్నది. వేడుకలను ఆకర్షణీయంగా చూపించేందుకు రోడ్లపై పెద్ద ఎత్తున కలర్ పేపర్లు, పేపర్ ముక్కలు, ప్లాస్టిక్ ముక్కలు, థర్మాకోల్, ఇతర అలంకరణ వ్యర్థాలను చల్లుతున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత నిర్వాహకులు అక్కడి నుంచి వెళ్లిపోతుండగా, ఆ చెత్తను తొలగించాల్సిన బాధ్యత మాత్రం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులపై పడుతున్నది. కార్మికుల రోజూవారీ పనులతో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్లు,డిజే నిర్వాహకుల వలన రోడ్లపై వేస్తున్న వ్యర్థాలను తొలగించడం పంచాయతి కార్మికులకు అదనపు పనిభారంగా మారుతున్నది.రోజువారీగా గ్రామంలోని రోడ్లు, మురుగు కాలువలు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాల్సిన పారిశుధ్య కార్మికులకు డిజే కార్యక్రమాల కారణంగా అదనపు పని తప్పడం లేదు. ముఖ్యంగా రాత్రి వేళల్లో జరిగే ఊరేగింపులు, వేడుకల అనంతరం మరుసటి రోజు ఉదయం రోడ్లన్నీ కాగితపు ముక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయి.

పారిశుధ్య కార్మికులకు అదనపు భారం తొలగేనా?... ఒకవైపు రోజువారీ పారిశుధ్య విధులు, మరోవైపు వేడుకల అనంతరం పేరుకుపోయే అదనపు చెత్తను తొలగించాల్సి రావడంతో కార్మికులపై శారీరక శ్రమ పెరుగుతున్నది. గ్రామ పంచాయతీకి అదనపు శుభ్రత ఖర్చులు కూడా భారంగా మారుతున్నాయి. వేడుకలు నిర్వహించేవారు ఆనందంగా వెళ్లిపోతుంటే, వారు సృష్టించిన అపరిశుభ్రతను తొలగించే బాధ్యత మాత్రం పారిశుధ్య కార్మికులకే ఎందుకు? అనే ప్రశ్న గ్రామాల ప్రజల్లో వ్యక్తమవుతున్నది. ఈవెంట్ మేనేజ్మెంట్ల,డిజే నిర్వాహకులు వలన కలుగుతున్న అదనపు పని భారం తగ్గించాలని, కార్మికులను గౌరవించేలా చర్యలు ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

చట్టాలు ఉన్నా.. అమలు ఏది?... తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లోని సెక్షన్ 52 ప్రకారం గ్రామ పారిశుధ్య నిర్వహణ గ్రామ పంచాయతీ ప్రధాన బాధ్యత. ముఖ్యంగా సెక్షన్ 52(2)(ఎ)(7) ప్రకారం రోడ్లపై, మురుగు కాలువల్లో, ఇతర బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారికి రూ. 500 జరిమానా విధించాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీలకు ఉంటుంది. అలాగే 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ప్రకారం గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో కూడా ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు వర్తిస్తాయి. వ్యర్థాలను ఉత్పత్తి చేసినవారు వాటిని వేరు చేసి, నిర్ణీత సేకరణ వ్యవస్థకు అప్పగించే బాధ్యత కలిగి ఉంటారు. 100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలకు గ్రామ పంచాయతీలకు ముందస్తు సమాచారం తప్పనిసరి. రూల్ 5(1)(ఐ) ప్రకారం లైసెన్స్ లేని ప్రదేశంలో 100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమం నిర్వహించేవారు కనీసం మూడు పని దినాల ముందుగా సంబంధిత స్థానిక సంస్థకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. వేడుకల కార్యక్రమాలలో ఉత్పత్తి అయ్యే చెత్తను వేరు చేసి, అధికారికంగా నిర్దేశించిన వ్యర్థాల సేకరణ సంస్థకు అప్పగించే బాధ్యత కూడా నిర్వాహకులపై ఉంటుంది.గ్రామ పంచాయతీ నిధులు ప్రజల పన్నుల ద్వారా సమకూరుతున్నప్పుడు, ప్రైవేటు కార్యక్రమాల వల్ల ఏర్పడే అదనపు చెత్తను తొలగించడానికి ప్రజాధనాన్ని ఎందుకు ఖర్చు చేయాలనేది ప్రజల వాదన. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు రోజువారీ విధులతో పాటు ప్రైవేటు వేడుకల అనంతరం ఏర్పడే చెత్తను కూడా శుభ్రం చేయడం వారి అదనపు శ్రమగా మారుతున్నదనేది కార్మికుల ఆవేదన.

గ్రామ పంచాయతీల అధికారులు మేల్కొనేనా?... గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడేందుకు డిజే నిర్వాహకులు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు, ఫంక్షన్ హాళ్ల యజమానులకు స్పష్టమైన పారిశుధ్య మార్గదర్శకాలను గ్రామ పంచాయితీలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.వేడుకలు నిర్వహించడం తప్పు కాదు. కానీ ఆ వేడుకల పేరుతో గ్రామాల రోడ్లను, వీధులను చెత్తకుప్పలుగా మార్చడం మాత్రం సమంజసం కాదని ప్రజలు భావిస్తున్నారు. చెత్తను సృష్టించిన వారే దాని నిర్వహణ బాధ్యత తీసుకునేలా, పారిశుధ్య కార్మికులపై అదనపు పనిభారం మోపకుండా, వారి శ్రమను గౌరవించే విధంగా గ్రామ పంచాయతీల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈవెంట్ మేనేజ్మెంట్లు,డిజే నిర్వాహకులను రోడ్లపై వ్యర్థాలను వేయకుండా అధికారులు కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల భద్రత, సంక్షేమమే ఐఎన్టియుసి లక్ష్యం.

డాక్టర్ బి జనక్ ప్రసాద్.



శ్రీరాంపూర్, నేటిధాత్రి: సింగరేణి కార్మికుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు సంస్థ అభివృద్ధే ఐఎన్టియుసి ప్రధాన లక్ష్యమని ఆ సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ బి జనక్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఇందారం-1ఏ మైన్, ఓపెన్ కాస్ట్ గనుల వద్ద శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ చిన్నయ్య అధ్యక్షతన, ఐఎన్టీయూసీ పిట్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వారా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.శ్రావణపల్లి, కోయగూడెం బ్లాక్-3 ఓపెన్ కాస్ట్ గనులను సింగరేణికి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో కృషి జరుగుతోందన్నారు. త్వరలో కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని, గోదావరిఖని ఏరియా ఆసుపత్రిని ఆధునిక వైద్య సదుపాయాలతో మినీ కార్పొరేట్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని అన్నారు.సొంతింటి పథకం, అలవెన్సులపై ఆదాయపు పన్ను, మారుపేర్ల సమస్యలు, డిస్మిస్ కార్మికులకు ఒకేసారి పరిష్కారం ద్వారా ఉద్యోగావకాశాలు, మైనింగ్ సూపర్‌వైజర్లు, ఓవర్‌మెన్లు, ఈపీ ఆపరేటర్ల పదోన్నతులు, పెండింగ్ క్వార్టర్ స్కీమ్ అమలుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు.గనుల్లో మరుగుదొడ్లు, మహిళా ఉద్యోగులకు విశ్రాంతి గదులు, బ్యాక్ షిఫ్ట్ ప్రాంతాల్లో లైటింగ్, రక్షణ పరికరాలు, డ్రిల్ సామగ్రి, ఎస్‌డీఎల్ యంత్రాల విడిభాగాలు, దుమ్ము నివారణ, క్యాంటీన్‌లో నాణ్యమైన అల్పాహారం వంటి సమస్యలను కార్మికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను ప్రాజెక్టు అధికారి ఏ.వి.రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, పక్షం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అలాగే ఈపీ ఆపరేటర్ల బదిలీల్లో అసమానతలు లేకుండా పారదర్శకత పాటించాలని నాయకులు డిమాండ్ చేశారు. గని అధికారులు సమయానికి అందుబాటులో ఉండి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, కలవేన శ్యామ్, ఏనుగు రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, ల్యాగల శ్రీనివాస్, ఏంబటి భీమన్న, జంగం మధు, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాస్, సతీష్, రవి, మల్లేష్,పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఎమ్మెల్సీ పోచంపల్లి చేయూత

వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 30 వేల ఆర్థిక సాయం

కుటుంబ సభ్యులకు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



నర్సంపేట, నేటిధాత్రి:
క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న ఓ నిరుపేద యువకుడి వైద్యానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి రూ. 30 వేల ఆర్థిక సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన కొక్కు రమేష్ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఎంజీఎం వైద్యుల సూచన మేరకు అతనికి అత్యవసరంగా 'ఇమ్యునోథెరపీ' చికిత్స చేయించాల్సి ఉంది. ఒక్కో విడత చికిత్సకు రూ. 30 వేల వరకు ఖర్చవుతుండటంతో, మొదటి విడతకు గ్రామస్తులంతా కలిసి విరాళాలు సేకరించి చికిత్స అందించారు.తదుపరి విడత చికిత్సకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ బీఆర్ఎస్ నాయకులు పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ, ఒక విడత చికిత్స కోసం రూ. 30 వేల నగదును మంజూరు చేశారు.ఈ మొత్తాన్ని శనివారం గురిజాల గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమక్షంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న యువకుడి ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరుపల్లి సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, మాజీ ఉప సర్పంచులు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్లు, మాజీ వార్డు సభ్యులు, మండల, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబెల్లి కేజీవీబీలో పనిచేయని గ్రీజర్లు.

చల్లని నీళ్లతో స్నానం చేయటానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు.

పట్టించుకోని అధికారులు.

నల్లబెల్లి, నేటిధాత్రి: అసలే చలికాలం అందులో విపరీతమైన ఉష్ణోగ్రత తగ్గి చలి తీవ్రత కావడంతో సామాన్య ప్రజలే నాన్న ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల లో ఉన్న విద్యార్థినిల పరిస్థితి అగమ్య గోచరంగా దాపురించింది. గత సంవత్సర క్రితం గురుకుల పాఠశాలలో నూతనంగా విద్యార్థినులకు చలికాలంలో వెచ్చటి నీళ్ల కోసం 6 గ్రీజర్లు ఏర్పాటు చేశారు. మూడు నెలలు పనిచేయక మరల చలికాలం ప్రారంభం కాగానే అందులో ఉన్న నాలుగు గ్రీజర్లు గత రెండు నెలలుగా పనిచేయడం లేకపోవడంతో విద్యార్థులు చల్లటి నీళ్లతో స్నానం చేయడానికి నానా ఇబ్బంది పడుతున్నారు దానితోపాటు ఈ చలికాలంలో చల్లటి నీళ్లతో స్నానం చేయడంతో చర్మవ్యాధులు వ్యాప్తి చెంది ఇంటి బాట పడుతున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉష్ణోగ్రత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థినిలు చలికి తట్టుకోలేక గజగజ వణుకుతూ ఎవరికీ చెప్పలేక బాధపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే గ్రీజర్లను రిపేర్ చేసి విద్యార్థులకు ఊరట కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాను.... స్పెషల్ ఆఫీసర్ సునీత. చలికాలం ప్రారంభం కాకముందే పాఠశాలలో ఉన్న ఆరు గీజర్లు ఉండగా అందులో రెండు పనిచేస్తుండగా మిగతా నాలుగు పని చేస్తే లేవని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఇప్పటివరకు వాటిని పునరుద్ధరించ లేదని ఆమె అన్నారు. విద్యార్థులు బాధపడుతున్న విషయం నిజమే కానీ మా చేతిలో ఏమీ లేదు కదా అంతా పై అధికారులే చేయాల్సిందిగా అని ఆమె పేర్కొన్నారు.

కేజీబీవీ పాఠశాలలు తనిఖీ చేస్తా... మండల విద్యాశాఖ అధికారి అనురాధ. కేజీబీవీ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై తనిఖీ చేసి క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అనువైన సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని మండల విద్యాశాఖ అధికారి అనురాధ వివరాణ ఇచ్చారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ కమిటీ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు అల్లే రాజు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంక్షేమం, ఐక్యత గురించి పలువురు పెద్దలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి అల్లే పైడి, సొసైటీ ఉపాధ్యక్షులు ముద్రబోయిన కట్టమల్లు, కార్యదర్శి పెండ్యాల రవి, డైరెక్టర్లు జంగిలి ముత్తయ్య, అల్లే నవీన్, అన్నబోయిన శ్రీకాంత్, పెండ్యాల రాజు, మేకల రాజు,మాజీ కుల పెద్దమనుషులు పెండ్యాల సారయ్య, పెండ్యాల మల్లేశం, పెండ్యాల భిక్షపతి, మాజీ సొసైటీ అధ్యక్షులు పెండ్యాల మునీందర్, ఉప సర్పంచ్ అల్లే కుమారస్వామి, పొదుపు సంఘం అధ్యక్షులు గడ్డం ప్రవీణ్, గ్రామ పెద్దలు అల్లే చంద్రయ్య, పెండ్యాల మధు,భిక్షపతి,పెండ్యాల మధు,అల్లే రవికుమార్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కుల పెద్దలు, సొసైటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

అంత్యక్రియల ఖర్చులకు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ చేయూత



గీసుకొండ, నేటిధాత్రి:
అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి ప్రముఖ సామాజిక సేవకుడు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.
గీసుకొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన కురిమిళ్ల రాజు ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అంత్యక్రియల ఖర్చులకు లక్ష్మీనారాయణ రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని పంపించారు.ఈ మొత్తాన్ని గీసుకొండ వాస్తవ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందిస్తున్న పెగళ్లపాటి లక్ష్మీనారాయణ సేవలను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మృతుని బాల్య స్నేహితులు పసుల సంపత్, గాడుదుల జనార్ధన్, సిద్ధోజు గణేష్, మాజీ సర్పంచ్ చాపర్తి నర్సింహారాములు, గ్రామ పెద్దలు ఓదెల సాంబయ్య, కురంగల్ల సాంబయ్య, గుర్రపు రాజమొగిలి, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హనుమకొండలో రేపు బీఆర్ఎస్ జనచైతన్య సభ

సభకు హాజరుకానున్న కేటీఆర్.. భారీగా తరలిరావాలని నాయకుల పిలుపు



గీసుకొండ, నేటిధాత్రి: ఈ నెల 22వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు హనుమకొండ పట్టణంలోని కేడీసీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జనచైతన్య సభ నిర్వహించనున్నారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సభకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17 డివిజన్లు, పరకాల మున్సిపాలిటీతో పాటు పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సొసైటీ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.జనచైతన్య సభను విజయవంతం చేసేందుకు ఆయా ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని కోరా

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు..



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలంలోని ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సంజీవ్. తంగళ్ళపల్లి ఎస్సై అశోక్ కుమార్ నేతృత్వంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి. దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లగించిన వారిపై కఠించేలా తీసుకుంటామని రైతులకు ఎక్కడైనా అధిక ధరలకు ఎరువులకు విక్రయిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలని. ఎరువుల దుకాణాల్లో లైసెన్సులు. స్టాక్ రిజిస్టర్లు. ధరల పట్టిక. గడువు తీరిన ఎరువులు. నకిలీ ఎరువులన పరిశీలించినఅధికారులు పోలీస్లు అలాగే రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని. రైతులకు ఎక్కడైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. తనిఖీలలో ప్రభుత్వ అధికారులువ్యవసాయ అధికారులు పోలీసులు పాల్గొన్నారు.

మల్లక్కపేటలో ఇందిరమ్మ కుటుంబ బీమాపై అవగాహన కార్యక్రమం



పరకాల, నేటిధాత్రి:
మల్లక్కపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దొమ్మటి కవిత మధు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సుమలత అధ్యక్షతన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా భరోసా కల్పించే పథకం వివరాలను గ్రామస్తులకు వివరించారు.కరపత్రాలను పంపిణీ చేసి పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు సందర్భంగా

నేడు సాయి మందిరములో రక్తదాన శిబిరం...

జర్నలిస్ట్ కన్వీనర్ రమేష్ రెడ్డి...



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రం లో శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకల సందర్భంగా నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని జర్నలిస్ట్ శ్రీ సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ రమేష్ రెడ్డి చెప్పారు ఈ సందర్భంగా రక్తదానం చేసే దాతలు శ్రీ సత్య సాయి సేవ సంస్థ శ్రీ రామ టాకీస్ ఎదురుగా మందిరంలో రక్తదానం చేయవచ్చని రమేష్ రెడ్డి తెలిపారు ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చని రమేష్ రెడ్డి అన్నారు .మళ్లీ కొత్తగా రక్తం వృద్ధి చెందుతుందని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తే ఆపదను కాపాడినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండలంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన గోల్కొండ నర్సమ్మ-కిష్టయ్యల దంపతుల కుమార్తె సువిధ, కుమారస్వామి వివాహ వేడుకలో చిట్యాల మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధుసూదన్ కృష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ మాజీ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న నాడెం శాంతి కుమార్



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని 25వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలబోయిన మురళి -- శారద దంపతుల నూతన గృహప్రవేశ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు నాడెం శాంతి కుమార్ కుటుంబ సమేతంగా హాజరై నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాడెం శాంతి కుమార్ మాట్లాడుతూ.. ఈ నూతన గృహం సుఖసంతోషాలకు, ఆయురారోగ్యాలకు, సిరిసంపదలకు నిలయంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాడెం శ్రీనివాస్,రాజేందర్, శ్రీనివాస్, యుగేందర్‌లతో పాటు పలువురు మిత్రులు, స్థానిక నాయకులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.

చంద్రయ్యపల్లిలో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం




నర్సంపేట, నేటిధాత్రి: ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో మత్స్యకారుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టి, మత్స్యకార ఐక్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఉప్పుల రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు.అధ్యక్షుడు ఉప్పుల రాజు,ఉపాధ్యక్షులు ఉప్పుల సురేందర్, కార్యదర్శి మరియు మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ ఉప్పుల రాజు, కోశాధికారి మరియు మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ ఇప్ప నాగులు మాట్లాడుతూ మత్స్యకారుల హక్కుల సాధనకు, సంక్షేమానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో బయ్య నవీన్, ఇప్ప ఎల్లయ్య, ఉప్పుల రవి, ఉప్పుల రాజు, ఉప్పుల సాంబయ్య, ఉప్పుల ఐలయ్య, ఉప్పుల చేరాలు, చిట్టి రవి, ఉప్పుల అశోక్, ఉప్పుల శ్రీను, ఉప్పుల పైడి, ఉప్పుల మధు, ఉప్పుల మల్లయ్య, చిట్టి మధు తదితర మత్స్యకార నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జై ముదిరాజ్.. జై పెద్దమ్మతల్లి' అంటూ నినాదాలతో హోరెత్తించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నడికూడ, నేటిధాత్రి: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని నార్లపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్నెం మల్లారెడ్డి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఏ గ్రేడ్‌కు రూ.2461 సాధారణ రకానికి రూ.2441 ధర చెల్లిస్తుందని,సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామ సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్,ఈర్ల చిన్ని,నారాయణ,ఏఈవో రామకృష్ణ,గ్రామ కార్యదర్శి సుమన్,ఐకెపి గ్రూప్ సభ్యులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముతో గౌతాపూర్ గ్రామస్తుల ఆగ్రహం



50కి పైగా టిప్పర్ల నిలిపివేత



బాలానగర్, నేటిధాత్రి: జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని గౌతాపూర్ గ్రామ సమీపంలో దుమ్ము, ధూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న టిప్పర్లను అడ్డుకుని నిరసన తెలిపారు. కల్వర్టు పనులు పూర్తికాకపోవడంతో నిత్యం దుమ్ము లేస్తోందని, దీంతో శ్వాసకోశ సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలో రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సర్పంచ్ తాళ్ల ప్రకాష్ గౌడ్ తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలని, అప్పటివరకు ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్డుపై నీళ్లు చల్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్తుల నిరసనతో 50కి పైగా టిప్పర్లు రోడ్డుపైనే నిలిచిపోయాయి.

వనపర్తి లో శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకల సందర్భంగా

▸▸మున్సిపల్ పారి శోద్య కార్మికులకు దుప్పట్లు చీరలు పంపిణీ

▸▸ముఖ్య అతిథిగామున్సిపల్ చైర్మన్ మాధవి

వనపర్తి, నేటిధాత్రి:



వనపర్తి జిల్లా కేంద్రం శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా ఈనెల 24న జన్మదిన వేడుకల సందర్భంగా వనపర్తి సాయి మందిరంలో మున్సిపల్ పారిశు ద్ధ్య కార్మికులకు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ ద్వారా దుప్పట్లు చీరలు పంపిణీ చేశామని జర్నలిస్ట్ శ్రీ సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ రమేష్ రెడ్డి చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి శ్రీ సత్య సాయి సేవ సంస్థ భక్తులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సంస్థ వారు శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుక ల సందర్భంగా ప్రతి సంవత్సరం సాయి మందిరంలో పేదలకు దుప్పట్లు చీరలు ఉచితంగా పంపిణీ చేయడంపై అభినందించారు వనపర్తి మున్సిపల్ పారిశోధ్య సిబ్బంది కి కార్మికులకు దుప్పట్లు చీరలు పంపిణీ చేయడంపై శ్రీ సత్యసాయి సేవా సంస్థ భక్తులను అభినందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తనను ఆహ్వానించిన సత్య సాయి భక్త బృందానికి మున్సిపల్ చైర్మన్ మాదవి కృతజ్ఞతలు తెలిపారు

ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

హన్మకొండ, నేటిధాత్రి:



తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ట్రాన్స్‌జెండర్ పుష్ప డిమాండ్ చేశారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్ప మాట్లాడుతూ.. సమాజంలో ట్రాన్స్‌జెండర్లు అనేక వివక్షలు, అవమానాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామందికి సరైన ఉపాధి అవకాశాలు లేక జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి గౌరవప్రదమైన జీవనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి ట్రాన్స్‌జెండర్‌కు నెలకు రూ. 10 వేల పింఛన్ అందించాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, స్వయం ఉపాధి, గృహ వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ట్రాన్స్‌జెండర్లపై జరుగుతున్న వివక్ష, వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ హక్కుల సాధన కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించి, వారి అభివృద్ధి, సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, హామీలను అమలు చేయాలని పుష్ప ప్రభుత్వాన్ని కోరారు.

చెక్ పోస్టుల వద్ద సేస్ చెల్లించి మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

▸▸కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

కోదాడ, నేటిధాత్రి:



రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల మార్గదర్శకత్వంలో పాలకవర్గ సభ్యులతో కలసి కోదాడ వ్యవసాయ మార్కెట్ సంతను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని కోదాడ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ తెలిపారు. శుక్రవారం మునగాల మండలం బరాఖత్ గూడెం, కోదాడలోని చిమిర్యాల, బాలాజీ నగర్ మార్కెట్ చెక్ పోస్టులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధాన్యం రవాణా చేసే లారీ యజమానులు చెక్‌పోస్టుల వద్ద నిబంధనల ప్రకారం సేస్ రుసుము చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సంతకు వచ్చే రైతులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు తీరు పరిశీలన.

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:



తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో. ఇందిరమ్మ జీవిత బీమా పథకాలు అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక శీగా అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి జీవిత బీమా అందాలని. కుటుంబ పెద్దలు కోల్పోయి ఆర్థికంగా చితికిపోయి పేద కుటుంబాలకు అండగా నిలవాలని సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ బీమా పథకం తీసుకొచ్చిందని. సాంకేతికథ కారణాలతో అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకూడదని. 100% నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఇంకా ఎవరైనా వివరాలు నమోదు చేసుకోకపోతే వెంటనే తమ తమ గ్రామపంచాయతీ సిబ్బంది సంప్రదించాలని ప్రజలకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. గ్రామపంచాయతీ సర్పంచ్ గాధగోని సాగర్. ఎంపీడీవో రమేష్. మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి. మండల అధికారులు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మ్యాక్ సొసైటీ కాలనీ లో ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

పాటన్‌చేరు, నేటిధాత్రి:



పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్, మాక్ సొసైటీ కాలనీ లో చంద్రశేఖర్ రెడ్డి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి వడి పూజ కార్యక్రమంలో మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పడి పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, నందగోపాల్, యాదగిరి, విజయ్, సుధాకర్, వెంకట్ రెడ్డి, శ్రీధర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

లక్ధారం అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో

పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పాటన్‌చేరు, నేటిధాత్రి:



ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నూతన దేవాలయాలు నిర్మించడం అత్యంత ఆవశ్యకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్ధారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ మమత అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు రాములు గౌడ్, శంకర్ గౌడ్, కొమిరిశెట్టి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నర్సంపేట, నేటిధాత్రి: నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కష్టకాలంలో ఆపన్నహస్తంగా నిలుస్తోందని సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని 28వ వార్డులో ఆయనకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.గతకొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురైన ప్రభాకర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కు మంజూరైంది. ఆ చెక్కును 28వ వార్డు ఇన్‌చార్జి, మాజీ వార్డు సభ్యులు కొయ్యడి సంపత్, గాజుల రమేష్‌లు ప్రభాకర్‌కు అందజేశారు.

ఈ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు...

ఇంకా ఎన్నాళ్లు రైతుల అవస్థలు

▸▸ఇబ్బందులు ఎదుర్కొం టున్న ప్రజలు, రైతులు

▸▸బ్రిడ్జి కోసం ప్రజలు ఎదురుచూపులు



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో నుండి నేరేడుపల్లె పోవాలంటే వాగుపై బ్రిడ్జి నిర్మాణంకు మోక్షం ఎప్పుడెప్పుడా అని గ్రామ ప్రజలు ఎదురుచూస్తు న్నారు ప్రజలు మండలానికి వెళ్లాలంటే ఈ బ్రిడ్జి మార్గ ము దిక్కు ఏళ్ల తరబడి బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోక పోవడానికి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకు లు బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇవ్వడం జరిగింది గ్రామానికి రోడ్డు మార్గము లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బ్రిడ్జి వరకు రోడ్డు మార్గం వేసి బ్రిడ్జి నిర్మించకపోవడం వల్ల ప్రజలు నిరాశ చెందుతు న్నారు

▸▸**బ్రిడ్జికి మోక్షం కలిగేనా!** పత్తిపాక నేరేడుపల్లి గ్రామా ల మధ్యలో వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ఎన్నో ఏండ్లుగా అధికారులు చెప్పుకొస్తున్నారు తప్ప నేటికీ బ్రిడ్జి నిర్మాణం చేపట్ట లేదు ఈ రహదారి మండల కేంద్రానికి అతి దగ్గర కాబట్టి ప్రజలకు దూర భారం తగ్గుతుంది.ఒకవేళ ఆపద వస్తే చుట్టూ తిరగాల్సి న పరిస్థితి నెలకొంది రైతులు పంటలను పండించుకోవా లంటే తీవ్ర అవస్థల పాలు పడుతున్నారు. పత్తిపాక నేరేడుపల్లె గ్రామానికి అతి సమీపంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం జరిగితే మండ లానికి రావడానికి దూరం తగ్గుతుంది అంతే కాకుండా 108 సేవలు ప్రజలకుఅందు బాటులోకి వస్తాయి వానా కాలం వస్తే మాత్రం చుట్టూ ఉన్న గ్రామాల్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సి వస్తుంది అయితే ఎన్నికల సమయంలో అన్ని రాజకీ య పార్టీలు నాయకులు బ్రిడ్జి నిర్మాణానికి హామీలు ఇచ్చారు ఆ తర్వాత విస్మరించడం పరిపాటిగా మారింది. గత ప్రభుత్వంలో అధికారులు పర్యవేక్షించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదు గతంలో ఎన్నోసార్లు అధికారులు పర్యవేక్షించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చెబుతున్నారే తప్ప నేటికీ ఆ వైపు అడుగులు వేయడం లేదు ఈ వాగు ప్రవాహంలో రైతులు పంట పొలాలకు బస్తాలు మందులు తీసుకపోవడా నికి రైతులు నరకయాతన పడుతున్నారు ప్రభావం బాగా వస్తే కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది ఇప్ప టికైనా అధికారులు స్పందిం చి వాగుపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది .వెంటనే అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతు న్నారు.

కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా భరోసా



నడికూడ, నేటిధాత్రి: ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కరపత్రాలను ఉచిత నమోదు శిబిర కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ యందు సర్పంచ్ కుర్ర మలహల్ రావు,కంఠాత్మకూర్ గ్రామంలో సర్పంచ్ కోంగంటి తిరుపతి,నార్లపూర్ గ్రామంలో సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు.18 నుంచి 59 ఏళ్ల వయసున్న అర్హులైన సంపాదన పరులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. లబ్ధిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రీమియం మొత్తం తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబంలో ఒకరికంటే ఎక్కువ మంది సంపాదకులు ఉంటే ఎవరికి బీమా వర్తించాలో ఆ కుటుంబమే నిర్ణయించుకోవచ్చని ఆధార్ కార్డు,రేషన్ కార్డు ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నంబర్ తీసుకొని గ్రామ పంచాయతీలో నమోదు చేసుకోవాలని కోరారు.నమోదుకు నెల రోజుల సమయం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్, రాయపర్తి సర్పంచ్ జగత్ ప్రకాష్,ఈర్ల చిన్ని, ఉపసర్పంచ్ కంఠాత్మకూర్ కుమారస్వామి,గ్రామ ప్రధానకార్యదర్శి పున్నం పూర్ణాచందర్,కాంగ్రెస్ నాయకులు,బిఎల్ ఓలు, విజయలక్ష్మిరాజేశ్వరి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు,కరోబార్ మామిండ్ల రమేష్ పాల్గొన్నారు.

మత్తు వద్దు.. భవిష్యత్తు ముద్దు:

ఎస్సై గోపాల్ రెడ్డి



నేరేడుచర్ల, నేటిధాత్రి: యువత గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్సై గోపాల్ రెడ్డి అన్నారు. మై భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ.. క్షణికావేశంలో మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపల్ పి. నీరజ, వాలంటీర్ బి. నాగేందర్, అధ్యాపకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వనపర్తి శ్రీనివాసులు, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లన్న, సభ్యులు గోపయ్య, ఈశ్వర చారి, సత్యం, గురు లింగం, కృష్ణ, నాగార్జున కళాశాల ధాపకులు ప్రణీత, వెంకన్న మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల్లో భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందించడంలో

నూతన దేవాలయాల నిర్మాణం కీలకం..



▸▸బీరంగూడ అయ్యప్పస్వామి దేవాలయానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భారీ విరాళం..

▸▸భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ..

▸▸10 లక్షల రూపాయల విరాళం అందజేత..

పాటన్‌చేరు, నేటిధాత్రి: పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఆధ్యాత్మిక సేవాభావాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలో అన్ని మతాల ప్రార్థనా మందిరాల నిర్మాణం, అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ మతసామరస్యానికి ప్రాధాన్యతనిస్తున్నారు.తాజాగా బీరంగూడ డివిజన్ పరిధిలోని బీరంగూడ గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి రూ. 10 లక్షల విరాళాన్ని అందజేశారు. శనివారం ఉదయం తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలే కాకుండా ఆధ్యాత్మిక చింతనకు, భక్తిభావానికి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో భక్తిభావం, ఆధ్యాత్మిక విలువలుపెంపొందించడంలో ఆలయాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎం అకౌంటెంట్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

▸▸మండల సమాఖ్య ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ధర్నా

▸▸కూడలి వద్ద ఏపీఎం దిష్టిబొమ్మ దహనం

శాయంపేట, నేటిధాత్రి:



శాయంపేట మండల కేంద్రం లోని మండల సమైక్యలో దళిత జాతికి చెందిన మం డల సమాఖ్య అధ్యక్షు రాలు గడిపే నుమలతను అవమానవరిచిన ఏపీఎం వేణుగోపాల్, అకౌంటెంట్ అనితలను వెంటనే సస్పెం డ్ చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వరంగల్, ఖమ్మం జిల్లాల ఇన్‌చార్జి ముక్కెర ముఖేష్ మాదిగ డిమాండ్ చేశారు. అధ్యక్షు రాలు సుమలతను ఏపీఎం, అకౌంటెంట్,



కోశాధికారి, కార్యదర్శి అవమానప రుస్తున్నారని ఆరోపించిన నేపథ్యంలో శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు మండల సమాఖ్య కార్యాల యం ఎదుట ధర్నా చేశారు ఏపీఎం వేణుగోపాల్, అకౌంటెంట్ అనిత, కోశాధికారి దాసరి కల్పన, కార్యదర్శి అమ్మ వసంతల కనుసైగల్లోనే మండల సమాఖ్య నడుస్తోందని ఆరోపించారు. గత 20 ఏళ్లుగా అకౌంటెంట్‌గా కొనసాగుతున్న అనిత తాము చెప్పిందే వినాలని, ప్రశ్నించవద్దంటూ అధ్యక్షు రాలిపై మాటల దాడికి దిగుతున్నారని విమర్శిం చారు. వెంటనే డీఆర్‌డీఓ మండల సమాఖ్య కార్యాల యానికి రావాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.అనంతరం ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఏపీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముఖేష్ మాదిగ మాట్లా డుతూ దళిత మహిళ మండల సమాఖ్య అధ్య క్షురాలిగా ఉండటాన్ని జీర్ణించుకోలేక ఏపీఎం, అకౌంటెంట్, కోశాధికారి, కార్యదర్శులు మాటలతో మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఖర్చులు, లెక్కలు, తీర్మానాల వివరా లను అధ్యక్షురాలికి తెలియ కుండా చేస్తున్నారని, ప్రశ్నిస్తే తాము చెప్పిందే వినాలని హుకుం జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. మండల సమాఖ్య అవినీతి, అక్రమా లకు అడ్డాగా మారిందని, అకౌంటెంట్ అనిత ఇష్టాను సారంగా లెక్కలు రాస్తున్నా రని ఆరోపించారు. ఏపీఎం వేణుగోపాల్ మండల సమాఖ్య కార్యాలయంలో అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏపీఎం, అకౌంటెంట్‌తో పాటు కోశాధికారి, కార్యదర్శులను తొలగించాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మామిడి భాస్కర్, మామిడి తిరుపతి, మస్కే కుమార్, తుడుం వెంకటేష్, మామి డిపెల్లి సాంబయ్య, మార పెల్లి చిరంజీవి, మారపెల్లి వినీత్, కుమ్మరి రాజన్న, గడిపే అనిల్, మామిడి రాజు, మస్కే విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీయడమే చెకుముకి పరీక్ష ఉద్దేశం.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును చిట్యాల ఉన్నత పాఠశాల లో నిర్వహించామని మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి తెలిపారు ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో జ్ఞానాన్ని నేర్చుకోవాలని మాట్లాడాడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతకు మరియు ఆలోచన శక్తిని పెంపొందించడానికి చెకుముకి పరీక్ష దోదపడుతుందని తెలిపారు మాటకద్రవ్యాలు మహమ్మారి వంటివి అని వాటిని సమాజమంతా ఒక్కటై తరిమికొట్టాలని ఆరోగ్యవంతమైన సమాజం ఉంటేనే భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ఉంటుందనిఅన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త వలె చరిత్రలో తనకంటూ ఒక పేరును లెక్కించుకోవాలని విద్యాభ్యాస సమయంలో ఏమైనా సందేహాలు ఉంటే నిర్భయంగా ఉపాధ్యాయులను అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలనిఅన్నారు,చిట్యాల మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలల నుండి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యారని చెకుముకి మండల కన్వీనర్ చూదం సాంబమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జెడ్ పి హెచ్ ఎస్ నైన్ పాక ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ జూకల్ ద్వితీయ స్థానం ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ వివేకానంద పాఠశాల ఒడితల ప్రథమ స్థానం కాకతీయ హై స్కూల్ ద్వితీయ స్థానం రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో సోషల్ వెల్ఫేర్ వెలుగు ప్రథమ స్థానం కేజీబీవీ చిట్యాల ద్వితీయ స్థానం సాధించాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి సైన్స్ ఉపాధ్యాయులు బిట్ల సరళాదేవి జి విజయలక్ష్మి మురారి కల్పన కుచనపల్లి శ్రీనివాస్ సిరివెన్నెల మారబోయిన మహేందర్ జయంతి సుమన్ కోటేశ్వర్ దివ్యా శరత్ రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు గెలుపొందిన విజేతలను ఈనెల 28వ తేదీన భూపాలపల్లి లో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని చెకుముకి మండల కన్వీనర్ సూదం సాంబమూర్తి తెలిపారు.

వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల పండుగ.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో. పెద్దమ్మ కళ్యాణం మహోత్సవం. ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గండి లచ్చపేట గ్రామంలో జరుగుతున్న మహోత్సవశీ. కనుల పండగ అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి పండుగ వాతావరణంలో బైండ్ల వారి ఆటపాటలు. శివసత్తుల సిగం ఊగుతూ బోనాలతో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్న గ్రామస్తులు. ఇట్టి కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్. గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. గ్రామ ప్రజలు బైండ్ల రాజులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెద్దగుడెంలో ఇందిర జీవిత బీమా పథకం ప్రారంభించిన
ఎమ్మెల్యే రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా పెద్దగుడెం గ్రామంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపాదించే యజమాని మరణిస్తే కుటుంబం రోడ్డున పడకుండా ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా బీమా పథకం అందించాలనే లక్ష్యంతో ఉచిత జీవిత బీమా పథకాన్ని అమలు చేసిందని అన్నారు ఈనెల. 19న సిద్దిపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర జీవిత బీ మా పథకాన్ని ప్రారంభించారని అన్నారు వనపర్తి జిల్లాలోని 268 గ్రామపంచాయతీలు, 80 మున్సిపల్ వార్డులలో బీమా ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. . రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళలకు తెలంగాణ రాష్ట్రం లో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, రైతు భరోసా, రైతు బీమా, గృహలక్ష్మి, నూతన రేషన్ కార్డుల మంజూరు అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. వనపర్తి టౌన్ లో దాదాపు 35 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని సోనామసూరి , సన్నబియ్యం రేషన్ కార్డు ఉన్న వారికి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇళ్లను పేదలకు ఇచ్చారని తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు వనపర్తి నియోజకవర్గానికి 5,500 ఇళ్లు మంజూరు కాగా, పెద్దగూడెం గ్రామానికి ఇప్పటికే 62 ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. భవిష్యత్ లో ఇల్లు లేని అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని,చెప్పారు కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ,పెద్దగూడెం గ్రామం నుంచి జిల్లాలో ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు ఈ పథకానికి అర్హులని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రతిరోజూ 50 కుటుంబాల చొప్పున వచ్చి బీమా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హులైన వారు తమ వివరాలతో పాటు నామినీ వివరాలను అందించి నమోదు చేసుకోవాలని సూచించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో నామినీకి రూ. 5 లక్షల బీమా పరిహారం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, వనపర్తి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్లు మీడిదొడ్డి మాధవి రమేష్, శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్, జడ్పీ సీఈఓ యాదయ్య, డీపీవో రామ మహేశ్వర్ పెద్దగుడెం సర్పంచ్ పుష్పలత మాజీ ఎంపీ పి శంకర్ నాయక్ అచ్చితాపురం మాజీ సర్పంచ్ తిరుపతయ్య అధికారులుగ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఆర్థిక భరోసా కోసం ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకం

- అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా రక్షణ అందించడమే ప్రభుత్వ సంకల్పం
- పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట, నేటిధాత్రి: ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. నర్సంపేట మండలం రామారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తికి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా జీవిత బీమా ద్వారా భద్రత కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి



కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన కుటుంబాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ వార్డులో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఒక సంపాదించే వ్యక్తిని గుర్తించి నమోదు చేయాలన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులు గా గుర్తించాలన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి. ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలను సరిచూసుకోవాలి. నామినీ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సహాయం అందించాలి అని కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరించారు. ఈ కార్యక్రమంలో డిపివో కల్పన , జడ్పీ సీఈవో వసంత ఆర్డీవో ఉమారాణి , ఎంపీడీవో శ్రీనివాస్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని.. మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నర్సంపేట జిల్లాలో శనివారం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కేంద్రాలను ప్రారంభించి లబ్ధిదారుల దరఖాస్తులను ఆన్లైన్లో ఎంట్రీ చేయడం జరిగిందని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ

ఓటు అవగాహన పోటీల్లో మెరిసిన విద్యార్థిని తండ లావణ్య

- మహబూబాబాద్ జిల్లా స్థాయి "ఎలక్షన్ లీటరసీ క్లబ్స్ " క్విజ్ పోటీలలో రెండవ స్థానం పొందిన స్టేషన్ హైస్కూల్ విద్యార్థిని తండ లావణ్య



కేసముద్రం, నేటిధాత్రి: భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు విద్యార్థుల కు ఎన్నికల ప్రక్రియ మీద పాఠశాల స్థాయి లో అవగాహన కల్పించాలనే లక్ష్యం లో భాగంగా వ్యాస రచన మరియు క్విజ్ కార్యక్రమం పాఠశాల, అసెంబ్లీ, జిల్లా స్థాయిలలో నిర్వహించడం జరిగింది.ఓటర్ల నమోదు, ఓటరు జాబితా తయారీ, ఈవీఎం, వి వి పాడ్, ఎన్నికలు నిర్వహణ, ఓట్ల లెక్కింపు మొదలగు అంశాల నిర్వహించిన క్విజ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేసముద్రం స్టేషన్ పదవ తరగతి విద్యార్థిని తండ లావణ్య పాఠశాల స్థాయిలో మొదటి స్థానం పొంది మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో మొదటి స్థానం లో నిలిచి జిల్లా స్థాయిలో రెండవ స్థానం పొందడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా విద్యాశాఖాధికారి కె. అనిల్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం మరియు జ్ఞాపిక అందుకోవడం జరిగింది.అమ్మాయి విజయం సాధించడం లో గైడ్ టీచర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పెరుగు శ్రీవిద్య కీలక పాత్ర పోషించారు. చాలా రోజులుగా పాఠశాల లో వివిధ కార్యక్రమాల ద్వారా చక్కని శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.భవిష్యత్ లో సాంఘిక శాస్త్రం పట్ల మక్కువ కలిగి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని, గైడ్ టీచర్ ను అభినందించారు. భవిష్యత్ లో సాంఘిక శాస్త్రం లో మరింత అవగాహన పెంచుకొని, పోటీ పరీక్షలు లక్ష్యం గా చదువుకొని కలెక్టర్ ఉద్యోగం సంపాదించి సమాజభివృద్ధి కి తోడ్పడతానని ఆశాభావం వ్యక్తం చేశారు.

రామన్నపేటలో నారాయణద్రి ఎక్స్ప్రెస్ రైలు ను ఆపాలని వినతి పత్రం



రామన్నపేట, నేటిధాత్రి:
బీసీన సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారిని బిజెపి నాయకులు పల్లపు దుర్గయ్య ఆధ్వర్యంలో కలిసి రామన్నపేట రైల్వేస్టేషన్లో నారాయణద్రి ఎక్స్ప్రెస్ రైలును ప్రయాణికులకు భక్తులకు ఉద్యోగులకు విద్యార్థులకు చిరు వ్యాపారులకు సౌకర్యవంతంగా ఉంటుంది కాబట్టి కరోనాకు ముందు రైలును రామన్నపేట రైల్వే స్టేషన్ లో ఆపేవారని ప్రస్తుతం అందరి అవసరాల దృష్ట్యా నారాయణాద్రి ఎక్స్ప్రెస్ రైలు ఆపుటకు సంబంధిత అధికారులతో మాట్లాడి రామన్నపేట వలిగొండ చిట్యాల మండల ప్రజల అవసరాలు తీర్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పల్లగుండ్ల రాందేవ్ మోడీజీ బీసీ యువజన నాయకుడు పల్లపు రవి బీజేవైఎం నాయకులు గండికోట హరికృష్ణ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంతో పాటు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాదిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తు ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ పథకం కింద కుటుంబంలోని 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తిని బీమా పొందే వ్యక్తిగా ప్రతిపాదించాల్సి ఉంటుందని వివరించారు. బీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి, నామినీ వివరాలను నమోదు చేసి దరఖాస్తును అందజేయాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్లైన్ పోర్టల్లో స్పష్టంగా,తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినీ ఎంపిక విషయంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి భౌతికంగా సంతకాలు తీసుకోవాలని, దరఖాస్తుల స్వీకరణ నుంచి ఆన్లైన్ నమోదు వరకు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బిజెపి నాయకుల చేరికలు.



మంచిర్యాల, నేటిధాత్రి:మంచిర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత ఊతం లభించింది. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ మోహన్ రావు సమక్షంలో, 6వ డివిజన్ కార్పొరేటర్ వసపర్తి కేత రాజేష్ నేతృత్వంలో బిజెపి కి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బిజెపి 6వ డివిజన్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి, డివిజన్ అధ్యక్షుడు మిద్దెదొడ్డి సతీష్, సముద్రాల శ్రీనివాస్, బూత్ ఇన్‌చార్జి పంబల ఎర్రన్న, బూత్ వైస్ ప్రెసిడెంట్ బుద్దరపు సంపత్, శ్రీనివాస్ యాదవ్, గట్టు స్వామి లకు జగన్ మోహన్ రావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. జగన్ మోహన్ రావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఉప్పలయ్య, నస్పూర్ మాజీ చైర్మన్ సురిమిళ్ళ వేణు,, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై అవగాహన

- పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి నియోజకవర్గంలోని గోరుకొత్తపల్లి మండలంలో వలు గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అవగాహన కార్యక్రమాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని గ్రామ ప్రజలకు వథకం ఉద్దేశం, ప్రయోజనాలు, దరఖాస్తు చేసుకునే విధానం, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై వివరించారు.
గోరి కొత్తవల్లి మండలంలోని చెన్నాపూర్, దామరించ పల్లె గ్రామం, చిన్నకోడపాక గ్రామం, బాలయ్యపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, మహిళల ఆర్థిక భద్రత, రైతుల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని, అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో స్థానిక ప్రజాప్రతినిధులు, గోరికోతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన చెకుముకి సైన్స్ సంబరాలు



భూపాలపల్లి, నేటిధాత్రి: జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు భూపాలపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించడం జరిగినది భూపాలపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని పాఠశాల కు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సేవా నాయక్ జిల్లా కోశాధికారి బి. కుమార్ టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ ఎం. సురేష్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సమ్మయ్య గైడ్ టీచర్స్ శ్రీహరి పాల్గొన్నారు విద్యార్థుల సమక్షంలో సైన్స్ సంబరాల టెస్ట్ ప్రశ్న పత్రమును ఆవిష్కరించడం జరిగినది. విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి పెంచడం కోసం ప్రతి సంవత్సరం బాలల సైన్స్ సంబరాల పేరున రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలో భాగంగా మండల స్థాయిలో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించడం జరిగినది. ప్రథమ స్థానంలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ జంగేడు పాఠశాల విద్యార్థులు, గురుకుల విభాగం లో ఏ హెచ్ యస్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ విభాగం లో బిట్స్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం లో నిలిచారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థులు ఈ నెల 28 వ తారీకు న జరుగబోయే జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలకు వీరు హాజరు కాగలరు అని జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు బి సేవ నాయక్ ఆర్థిక కార్యదర్శి బి కుమార్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జె వి వి సభ్యులు జూపాక మల్లేశం ఉపాధ్యాయులు హనీఫ్, లక్షణ్, భార్గవి, తిరుమల దేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్



భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్ థర్డ్ ఫేస్ లో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గ మండల అధ్యక్షులకు పట్టణ బి ఎల్ ఏ లకు శిక్షణ శిబిర కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ బాధ్యతను సామాజిక కర్తవ్యంగా స్వీకరించి ప్రజలకు అండగా నిలవాలని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లిలో నిర్వహించిన ఓట్ బచావో -- దేశ్ బచావో ఎస్ఐఆర్ ఫేజ్--3 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఓటు రక్షక్ సేవకుల అప్లికేషన్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్లికేషన్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, ఎలా నమోదు చేసుకోవాలి, సామాన్య ప్రజలు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి దానిని ఎలా వినియోగించుకోవాలి, బూత్ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏ విధంగా సేవలందించాలనే అంశాలపై సిరాజ్ హుస్సేన్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి సుమారు 90 లక్షలకు పైగా ఓట్లు తొలగించబడినట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా 35 వేలకుపైగా ఓటర్ల వివరాలు అనామలీస్ డేటా కింద గుర్తించబడ్డాయని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని డివిజన్లు, మండలాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని, మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు బిఎల్ ఓలు ఓటు రక్షక్ సేవకులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు. దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సిరాజ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, బొతు రాజేష్, కుర్మిల శీను పొన్నగంటి శీను, బండం పద్మా రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోరిక సమయ నాయక్, క్యాతో సాంబమూర్తి, ఎన్ ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్వేవాడ సురేష్, ఆలోత్ కిషోర్, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు



- రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడండి
- కరీంనగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్, నేటిధాత్రి: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశించారు. కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి ధాన్యం విక్రయించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ ఎలా సాగుతున్నది, ధాన్యం అమ్ముకునేందుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులు రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి రావొద్దని సూచించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, 14 డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ రేణిగుంట రాజు చాంద్ పాషా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, సోమిరెడ్డి లచ్చిరెడ్డి పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చొరవ



ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హామీ

మంచిర్యాల, నేటిధాత్రి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఏసీసీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, ఉదయం అల్పాహారం, పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు,వాటి అవసరాలు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు కూర్చునేందుకు సరిపడా బెంచీలు లేవని గుర్తించిన ఎమ్మెల్యే, డిసెంబర్ నెలలో పాఠశాలకు 75 బెంచీలు అందజేస్తానని హామీ ఇచ్చారు.అలాగే వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి నూతన పాఠశాల భవనాన్ని నిర్మిస్తానని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో అవసరమైన ఇతర ప్రభుత్వ పాఠశాలలకు సైతం బెంచీలు అందించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

మండల స్థాయిలో ఉప్పల్ బాలుర పాఠశాల విద్యార్థుల ప్రతిభ




కమలాపూర్/హనుమకొండ, నేటిధాత్రి: కమలాపూర్ మండల స్థాయిలో ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస పోటీలో ఉప్పల్ బాలుర పాఠశాల విద్యార్థులు సీనియర్,జూనియర్ విభాగాల ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం నిర్మల తెలిపారు. శనివారంకమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన ఆంగ్ల ఉపన్యాస పోటీలో సీనియర్ విభాగంలో ఎండి రహిముస్కాన్, జూనియర్ విభాగంలో జయంతిక, ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు.ఉప్పల్ బాలుర పాఠశాల కు చెందిన ఇద్దరు విద్యార్థులు సీనియర్ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు తో పాటు ఆంగ్ల ఉపాధ్యాయుడు సదాశివరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

వనపర్తి నుండి కురు మూర్తి జాతరకు 120 రూపాయలు చార్జీ



వనపర్తి ,నేటిధాత్రి: వనపర్తి నుండి కు కురుమూర్తి జాతరకు వనపర్తి ఆర్టీసీ డిపో బస్సులు తిప్పుతున్నారు దాదాపు 35 కిలో మీటర్ల దూరానిక 120 రూపాయలు ఆర్టీసీ సిబ్బంది వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే కురుమూర్తి జాతర స్పెషల్ బస్ ఆర్టీసీ చార్జీలను తగ్గించాలని ప్రయాణికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం



స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ప్రతి శనివారం 'ఊరు కోసం ఒక రోజు' శ్రమదానం

కమలాపూర్/హనుమకొండ, నేటిధాత్రి: ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ప్రతి శనివారం నిర్వహిస్తున్న 'ఊరు కోసం ఒక రోజు' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కమలాపూర్ పట్టణంలోని మూడో వార్డులో సర్పంచ్ పబ్బు సతీష్, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శ్రమదానం నిర్వహించారు. వార్డులో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ పరిశుభ్రత కేవలం గ్రామపంచాయతీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు.ప్రతి శనివారం నిర్వహిస్తున్న 'ఊరు కోసం ఒక రోజు' కార్యక్రమం ద్వారా గ్రామపంచాయతీ పాలకవర్గం, యువకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులను భాగస్వాములను చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో కమలాపూర్‌ను స్వచ్ఛతలో జిల్లాలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు మార్క సరిత అశోక్, అవునూరి తిరుపతి, పిల్లి సతీష్, ఎండవెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్యతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఒక భరోసా
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం



కేసముద్రం, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రతి కుటుంబానికి ఒక భరోసా -- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం" అమలులో భాగంగా శనివారం కల్వల గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్ మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబం తప్పనిసరిగా ఈ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వల గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ పెదగాని రవి, గండి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి సాదుల మనోజ్, గ్రామ జి పి ఓ బాలకృష్ణ, కందిపాటి నాగరాజు, ప్రశాంత్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎసిపి సతీష్ బాబు

పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా తనిఖీల్లో భాగంగా వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు వివరాలు, పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డులు, స్టేషన్ నిర్వహణ మరియు పోలీస్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు ఇతర పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల ను త్వరితగతిన పరిష్కరిం చాలని, నేరాల నియంత్రణ కు ప్రత్యేక చర్యలు చేపట్టా లని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించా లనిసూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమ త్తంగా ఉంటూ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహ రించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితు లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర రైతు విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న ధర్నా

ధర్నాను జయప్రదం చేయాలి: రైతు సంఘాల నేతలు



మంచిర్యాల, నేటిధాత్రి: కేంద్ర ప్రభుత్వ రైతు విధానాలకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 26న మంచిర్యాల జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు లాల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2014 ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు వాటిని అమలు చేయలేదని విమర్శించారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు 13 నెలల పాటు ఉద్యమించడంతో వాటిని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం, 2021 డిసెంబర్ 9న రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం నేటికీ నెరవేర్చలేదన్నారు. తిరిగి మార్కెట్ చట్టం పేరుతో కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను తీసుకొస్తోందని ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోతున్నాయని, మంచిర్యాల జిల్లాలోనూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట రుణాలపై వడ్డీ మాఫీ, పెట్టుబడి రాయితీలు అందక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 26న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాకు రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇతర ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇందారపు రాజేష్, ఉపాధ్యక్షుడు దొండ ప్రభాకర్, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు



నడికూడ, నేటిధాత్రి:
మండల కేంద్రంలో శ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు విశ్వ బ్రాహ్మ ణ సంఘం ఆధ్వ ర్యంలో శనివారం రోజున వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి చిత్రపటానికి పూలమాల వేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కడివెండి నరేందర్ చారి,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి,ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి,ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సలహాదారుడు బండ్లోజు రమేష్ చారి,కమిటీ సభ్యులు,బెజ్జంకి మహేం దర్ చారి,కృష్ణాది సాంబయ్య చారి,రమేష్ చారి,కడివెండి కృష్ణమూర్తి చారి,సత్యంచారి,వెంకటేష్ చారి,రాజుచారి,విగ్నేష్ చారి,సాయికుమార్ చారి, కార్తీక్ చారి లు పాల్గొన్నారు. అనంతరం వారు మా ట్లాడారు.శ్రీ పోతులూరి వీర బ్రహ్మేం ద్రస్వామి వారు కాలజ్ఞానాన్ని బోధించి, మానవాళికి జీవిత విశేషాలు తెలిపారు. ఆయన బోధించిన ధర్మ సూత్రాలపై ప్ర సంగించారు. భవిష్యత్తులో కూడా ఇలాం టి ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు.

ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయించాలి



ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవంలో మహాసభ నేతల డిమాండ్
మండలంలోని 22 గ్రామాల్లో జెండా పండుగ

దుగ్గొండి, నేటిధాత్రి: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ. 1,000 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు. ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం దుగ్గొండి మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో మహాసభ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రాష్ట్ర, జిల్లా నాయకులు ముదిరాజ్ మహాసభ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహాసభ రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి ప్రత్యేక పథకాల ద్వారా ముదిరాజ్ కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజులను బీసీ-డి జాబితా నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని, ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులుగా మత్స్యకారుల ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ చేయాలని కోరారు.ఎల్ నినో ప్రభావంతో చెరువుల్లో నీరు లేక మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నందున చెరువుల శిస్తును పూర్తిగా రద్దు చేయాలని, సహకార సంఘ సభ్యులకు గతంలో మాదిరిగానే ప్రమాద బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ జిల్లా కార్యదర్శి నాయిని వేణుచంద్ ముదిరాజ్, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్, వరంగంటి తిరుపతి ముదిరాజ్, దుగ్గొండి ఉపసర్పంచ్ పల్లె శ్యామ్ ముదిరాజ్, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు సోడా సమ్మయ్య, రాజు శ్రీను, కులపెద్దలు పాల్గొన్నారు.

వేసవి కాలంలో ఎదుర్కొనే నీటి సమస్యలు

నీటి బొట్టు ఒడిసి పట్టు



నడికూడ, నేటిధాత్రి: మండలంలోని సర్వాపూర్ గ్రామంలో సర్పంచ్ భోగి శ్రీలత ఆధ్వర్యంలో నీటి బొట్టు ఒడిసి పట్టు అనే ప్రత్యేక కార్యక్రమం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రామకృష్ణ హాజరై రాబోయే ఎండ కాలంలో ఎదుర్కొనే నీటి సమస్యలను,నీటిని ఆదా చేయడం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది.ప్రతి ఒక్కరు కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు లక్ష్మయ్య,ఈసి రజనీకాంత్,వార్డు సభ్యులు భోగి రాధిక,మీనుగు ప్రియాంక,అంగన్వాడీ టీచర్ భోగి కల్పన,ఆశ వర్కర్ చొల్ల లీలాబాయి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నేతలు



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని 9వ వార్డు నెహ్రూనగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాడెం రమ-కర్ణాకర్ దంపతుల కుమారుడి వివాహ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రైతు సంఘం మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి, 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి-శ్రీనివాస్, దుగ్గొండి సర్పంచ్ కాంశెట్టి ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు నాడెం స్వరూప-నగేష్, తోటకూరి సదానందం, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు నాడెం శ్రీనివాస్, బండారి సంతోష్, అడుప వేణుగోపాల్, యూత్ నాయకులు బత్తిని వంశీ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

మారుపేరు కార్మికులకు వెంటనే ఉద్యోగాలివ్వాలి

మూతపడిన గనులను తెరిచి కొత్త గనులు ప్రారంభించాలి
ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ డిమాండ్



భూపాలపల్లి, నేటిధాత్రి: సింగరేణి సంస్థను ప్రభుత్వాలు ఆదాయ వనరుగా ఉపయోగించుకోవడం కార్మికుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా మారుతోందని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి నిధులను ప్రభుత్వ ఇతర అవసరాలకు మళ్లించడం తక్షణమే నిలిపివేయాలని, మారుపేరు కార్మికులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కరోనా కిట్లు, మెడికల్ కళాశాలలు, గురుకుల పాఠశాలల వంటి ప్రభుత్వ కార్యక్రమాలకు సింగరేణి నిధులను వినియోగించడం సరికాదన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులను సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికే ఖర్చు చేయాలని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణిలో సుమారు 20 గనులు మూతపడగా, ఒక్క కొత్త గని కూడా ప్రారంభం కాలేదని విమర్శించారు. ఒకప్పుడు 1.20 లక్షల మంది కార్మికులతో కళకళలాడిన సింగరేణిలో ప్రస్తుతం ఉద్యోగుల సంఖ్య 38 వేలకు పడిపోవడం సంస్థలో ఉపాధి అవకాశాలు ఎలా తగ్గిపోయాయో తెలియజేస్తోందన్నారు. పదవీ విరమణ చేసిన కార్మికులకు అందుతున్న పెన్షన్ కూడా సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.యువ కార్మికుల హక్కులను కాలరాయొద్దు జనరల్ అసిస్టెంట్ల పేరుతో యువ కార్మికులతో అన్ని రకాల పనులు చేయించుకుంటూ వారి హక్కులను హరించడం అన్యాయమన్నారు. జనరల్ అసిస్టెంట్లను మల్టీ జాబ్ వర్కర్స్‌గా గుర్తించి, తగిన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవే..మారుపేరు కార్మికులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలి.వారసత్వ ఉద్యోగాల విధానాన్ని కొనసాగించాలి. ప్రతి నెలా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి.కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ కవచాలు అందించాలి.కార్మికులకు 200 గజాల ఇంటి స్థలం కేటాయించాలి.మూతపడిన గనులను తిరిగి తెరిచి, కొత్త గనులు ప్రారంభించాలి.జనరల్ అసిస్టెంట్లకు మల్టీ జాబ్ వర్కర్స్ గుర్తింపు కల్పించాలి.సింగరేణి నిధులను సంస్థ ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాలి. వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

మచిలీ బజార్‌లో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం!

ముదిరాజులకు బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి -- పులి రజనీకాంత్ డిమాండ్



హనుమకొండ, నేటిధాత్రి: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మచిలీ బజార్ ముదిరాజ్ కమిటీ హాల్‌లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులందరూ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చినట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ అర్బన్ ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ తెలిపారు.ముదిరాజ్ పెద్దమనుషుల సమక్షంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి, మత్స్యకారులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముదిరాజుల ఐక్యత, హక్కుల సాధన కోసం మరింత కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం మత్స్యకారుల సమస్యలను పట్టించుకోవడం లేదని పులి రజనీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్నా కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే చేప పిల్లలను వదిలారని, సమయానికి చేప పిల్లలను చెరువులు, కుంటల్లో విడుదల చేయకపోవడం వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ముదిరాజుల చిరకాల డిమాండ్ అయిన బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మచిలీ బజార్, గుడిబండల్ ప్రాంతాల పెద్దమనుషులు భయ్యా శోభన్, పులి సదానందం, కొండా అశోక్, ఇప్ప శివ, రావుల వీరస్వామి, రవీందర్, సందీప్, కృష్ణ, ప్రభాకర్, ప్రకాష్, చందర్, వెంకటస్వామి, కృష్ణకుమార్, స్వామి, బుచ్చిరాజు, సత్యనారాయణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లంబాడీ తండా సందర్శించి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ కు సంతోష్ నాయక్ విజ్ఞప్తి



భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నూతన తండా గ్రామపంచాయతీ అయిన లంబాడీ తండా న్యూ సందర్శించి, అక్కడి గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ సంతోష్ నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ను హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తండాలోని ప్రధాన సమస్యలను ఆయన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి రంగసముద్రం వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయాలి. ఈ ప్రాంతంలో నివసించే వారంతా గిరిజనులు కావడంతో పాటు, వ్యవసాయ భూములు కూడా అటువైపు ఉన్నందున ఈ రహదారి అత్యవసరమని తెలిపారు.వంకుడోత్ జైపాల్ ఇంటి నుంచి అజ్మీరా గద్దర్ ఇంటి వరకు సీసీ రోడ్డు మంజూరు చేయాలి.వెనక తండా ముందు తండాకు తాగునీటి అవసరాల కోసం రెండు బోర్‌వెల్లు మంజూరు చేయాలి.తండా విద్యార్థుల కోసం గ్రంథాలయ భవనం మంజూరు చేయాలి.తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.అలాగే లంబాడీ తండా (న్యూ) అభివృద్ధి పనులకు సమగ్ర ప్రణాళిక రూపొందించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ సమస్యలపై స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, త్వరలో లంబాడీ తండా (న్యూ) గ్రామపంచాయతీకి వచ్చి సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, తండాలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ సంతోష్ నాయక్ తెలిపారు

ముదిరాజులు రాజకీయంగా ఎదగాలి

▸▸గ్రామ అధ్యక్షుడి నుంచి దేశ నాయకుడి వరకు ప్రస్థానం సాగించాలి

▸▸కేసముద్రంలో ప్రపంచ మత్స్య కార్మికుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగ సభ



కేసముద్రం, నేటిధాత్రి: ప్రపంచ మత్స్య కార్మికుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో శనివారం పూలే సెంటర్ నుండి మహాత్మా గాంధీ సెంటర్ వరకు తిరిగి రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పూలే సెంటర్లో మత్స్యకారుల జెండాను నీలం దుర్గేష్ ఆవిష్కరించిన అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభకు మండలంతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు, మత్స్యకారులు తరలివచ్చారు. చిన్నా పెద్దా తేడా లేకుండా భారీగా హాజరై సభను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం 1990లో ఆవిర్భవించి దినదిన అభివృద్ధి చెందుతూ నేడు ముదిరాజులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడంతో పాటు రాజకీయంగా కూడా తమదైన గుర్తింపు సాధించాలని పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు రాజకీయ చైతన్యం కల్పించి గ్రామస్థాయి అధ్యక్ష పదవి నుంచి దేశస్థాయి నాయకత్వం వరకు ముదిరాజులు ఎదగాలని ఆకాంక్షించారు.ముదిరాజులు ఏ ఒక్క రాజకీయ పార్టీకి బానిసలు కారని, పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ తమ హక్కులు, అభివృద్ధి కోసం ముందుకు సాగాలని సూచించారు. రాజకీయాల్లో తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ అన్ని రంగాల్లో నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ముదిరాజుల విద్యావంతులుగా ఎదగాలంటే ముదిరాజులను బిసి డి కేటగిరీ నుండి బీసీఏ కేటగిరికి మార్చిడి చేయాలని అప్పుడే విద్యావంతులు ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాల హాలో నిలదుక్కుకుంటారని అన్నారు. అన్ని సంఘాలకు కమ్యూనిటీ హాళ్లు ఉన్నాయని ముదిరాజుల ప్రయోజనాల కొరకు ఐదు నుండి పదిగుంటల స్థలం ఉంటే కమ్యూనిటీ వార్లు ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తుందని దానికి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, లతో సంప్రదింపులు జరిపి కమ్యూనిటీ హాళ్ళకు నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీలం దుర్గేష్ ముదిరాజ్, లింగాల పిచ్చయ్య ముదిరాజ్, శీలం సత్యనారాయణ ముదిరాజ్, మునగ పోయిన అశోక్ ముదిరాజ్, జెనిగల అనీలు ముదిరాజు, దసరు నాయక్ చిరుత వెంకటేశ్వర్లు, మల్లం యాకయ్య, నీలం యాకయ్య, దోమకొండ ప్రవీణ్, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కంఠం శ్రీనివాస్,మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, కౌన్సిలర్లు వల్లందాస్ ఉమా రవి, బానోత్ బద్య విజయ, ధారావత్ కిషోర్, దూడపాక కృష్ణ, తరాల వీరేష్ యాదవ్, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలకు చెందిన ముదిరాజ్ సంఘాల నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకూడదు

▸▸షిఫ్టెడ్,అందుబాటులో లేని ఓటర్ల వివరాలపై క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన చేపట్టాలి...

▸▸రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...





మంచిర్యాల, నేటిధాత్రి: అర్హత కలిగిన ఓటర్లెవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి వీడియో సమావేశం ద్వారా అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నివాసం మారిన (షిఫ్టెడ్), అందుబాటులో లేని (అబ్సెంట్) ఓటర్ల వివరాలను బూత్ స్థాయి అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.గణన పత్రాలతో పాటు సంబంధిత ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాస్తవాలను నిర్ధారించాలని ఆదేశించారు.అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటు హక్కు పునరుద్ధరణకు కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా రాజకీయ పార్టీలు, మీడియా, బూత్ స్థాయి ప్రతినిధులు, అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే అవగాహన కల్పించినప్పటికీ దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి మరోసారి అవగాహన కల్పించాలని తెలిపారు.ఏఎస్‌డీఈ జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ నివాసం మారని ఓటర్లు నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నివాసం మారిన ఓటర్లు మాత్రం గణన పత్రంతో పాటు అనుబంధం–సి సమర్పించాలని వివరించారు. ఈ ప్రక్రియపై సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

▸▸జిల్లాలో 1,14,468 మంది ఓటర్ల వివరాల పరిశీలన....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,14,468 మంది ఓటర్లకు సంబంధించిన వివరాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో ఉద్యోగుల ఇతర ప్రాంతాలకు బదిలీలు, ప్రజల నివాస మార్పుల కారణంగా షిఫ్టెడ్ ఓటర్ల సంఖ్య అధికంగా ఉందని వివరించారు. అదేవిధంగా మరణించిన ఓటర్లకు సంబంధించిన కేసులు కూడా ఉన్నాయని తెలిపారు.ఈ వివరాలను అనుబంధ జాబితాలతో సహా ముద్రించి మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్తవాలను నిర్ధారిస్తామని వెల్లడించారు. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ సమయంలో పేర్లు తొలగించబడిన కొందరు ఓటర్లు ఫారం–6 సమర్పించారని తెలిపారు. వాటిని మరోసారి పరిశీలించి అర్హులైన వారి పేర్లను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటర్ల జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా బెల్లంపల్లి, మంచిర్యాల, క్యాతనపల్లి, మందమర్రి పట్టణ ప్రాంతాల్లో సింగరేణి ఉద్యోగుల బదిలీలు, ప్రజల నివాస మార్పుల కారణంగా ఓటర్ల వివరాల్లో మార్పులు చోటుచేసుకున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, ప్రత్యేక ఉప కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో దుప్పట్లు,బిర్యానీ ప్యాకెట్ల పంపిణీ



పరకాల, నేటిధాత్రి: పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి సతీమణి మొలుగూరి చంద్రకళ జన్మదినాన్ని పురస్కరించుకుని వరకాల పట్టణంలోని నీఎన్ఐ అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లలకు దుప్పట్లు,బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిలివేరు చిరంజీవి,గోల్కొండ రాజు,బలబద్ర రాజు,మంద రమేశ్వర్,టునిట్ రాజేష్,సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



వీణవంక, నేటిధాత్రి:
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు పోతిరెడ్డిపల్లి దేవస్థానంలో ప్రారంభించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరమని, ఈ బీమా ప్రతి పేద కుటుంబానికి ఒక కొండంత అండ వారి కుటుంబానికి భరోసా అని పేర్కొన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీ రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో గ్రామ కార్యదర్శి వద్దకు వెళ్లి వెంటనే జీవిత బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల సతీష్ గౌడ్ చేపూరి రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపర్తి రవి, ఉప సర్పంచ్ రాపర్తి సంధ్య కొమురయ్య గౌడ్, చేపూరి శ్రీకాంత్ ,చందుపట్ల శ్రీధర్ రెడ్డి ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.



చిట్యాల, నేటిధాత్రి:
చిట్యాల మండలం, చింతకుంట రామయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు పల్లెబోయిన లక్ష్మణ్ రావు అనారోగ్యం కారణం చేత చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని మరియు ఓడితల గ్రామ వాస్తవ్యులు మ్యాదరి రామచంద్రం ఓపెన్ హార్ట్ సర్జరీ అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, అదే విదంగా చింతకుంట రామయ్య పల్లి వాస్తవ్యులు కీ.శే లింగంపల్లి వీరన్న ఇటీవల మరణించగ నేడు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను మరియు జడలపేట గ్రామ వాస్తవ్యులు కీ.శే బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగరు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల లో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం.



చిట్యాల, నేటిధాత్రి:
చిట్యాల మండల కేంద్రంలో శనివారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ముదిరాజు మహాసభ 12వ ఆవిర్భావ దినోత్సవాలను చిట్యాల మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు సంఖ్యళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు జోరుకసదయ్య ముదిరాజులు పాల్గొని మాట్లాడారు ఎన్నికల ముందు ముదిరాజులను బిసి–డి నుండి ఏ గ్రూపులో చేరుస్తామని ?3,000 కోట్లతో ముదిరాజ్ సంక్షేమం కోసం నిధులను సమకూర్చుతామని ముదిరాజుల పిల్లలు చదువుకోడానికి ప్రత్యేక వసతులను కల్పిస్తామని చేపలు పట్టుకునేందుకు అమ్ముకునేందుకు కావలసిన నదుపాయాలను ఏర్పాటు చేసి ఆదుకుంటామని హామీలు ఇచ్చి గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల కోసం ఏమీ చేయలేదని వారు ఆరోపించారు నిండిన చెరువులలో ఇప్పటివరకు చేప పిల్లలను పోయలేదని వారన్నారు టెల్ ఎల్ నేను ప్రభావము మూలంగా కరువు మూలంగా మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు కాబట్టి చెరువు రకాలను తక్షణం రద్దు చేయాలని చేప విత్తనాలకు అందించే సబ్సిడీని తక్షణమే సంబంధిత సొసైటీలలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాధ మల్లయ్య పిట్టల రాజమౌళి నాయకులు గుండ రవీందర్ నిమ్మల నరేష్ పిట్టల రవి గుండ సురేష్ పిట్టల రామచందర్ పిట్టల అనిల్ పిట్టల సాంబయ్య గుండ సంతోష్ గుండా ఓదెలు సాదా శ్రీనివాస్ గోలకొండ శ్రీనివాస్ గోలకొండ మొగిలి పిట్టల నాగరాజ్ గుండా మొగిలి పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

▸▸కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి ప్రభుత్వం అండ

▸▸అర్హులైన ప్రతి కుటుంబం బీమా పథకంలో నమోదు చేసుకోవాలి

▸▸రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.



ములుగు, నేటిధాత్రి: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలోని రైతువేదికలో మంత్రి దనసరి అనసూయ సీతక్క ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఎవరికి ఎప్పుడు ఏ రూపంలో మరణం సంభవిస్తుందో తెలియదని, కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడకుండా రూ. 5 లక్షల బీమా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.సాధారణంగా కొన్ని బీమా పథకాలు ఏడాది లేదా రెండేళ్ల కాలపరిమితికి మాత్రమే వర్తిస్తాయని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం మాత్రం దీర్ఘకాలిక భరోసా కల్పించే ఉద్దేశంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారిలో ప్రతి కుటుంబం నుంచి ఒకరి పేరును నమోదు చేసుకోవచ్చని, నామినీ వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం ఏదైనా పథకం నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల బీమా అందుతుందని వివరించారు.ఇప్పటికే ఇతర బీమా పథకాల్లో ఉన్నవారు కూడా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, ప్రస్తుతం పొందుతున్న బీమా ప్రయోజనాలు యథావిధిగా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షల బీమా సౌకర్యం ఇప్పటికే ఉందని, ఆ ప్రయోజనాలు కూడా కొనసాగుతాయని తెలిపారు.ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామస్థాయిలోనే నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, సమయం తెలియలేదనే కారణంతో ఎవరూ పథకానికి దూరం కావద్దన్నారు. మరిన్ని వివరాల కోసం సమీపంలోని ఎంపీడీవో కార్యాలయం, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పథకంలో తొలి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేపట్టి, నమోదు పత్రాలను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, సీపీఓ, సర్పంచులు , సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జానమ్మపై దాడిని ఖండిస్తూ సిరిసిల్ల మున్సిపల్ సిబ్బంది నిరసన

▸▸నల్లబ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన తెలిపిన మున్సిపల్ ఉద్యోగులు...

▸▸సిరిసిల్ల మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ జేఏసీ...

▸▸రాజన్న సిరిసిల్ల జిల్లా...



సిరిసిల్ల, నేటిధాత్రి: నల్గొండ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు జానమ్మపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కమిటీ జేఏసీ చైర్మన్ పులి లక్ష్మయ్య పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులు శాంతియుత నిరసన చేపట్టారు.తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి అంజయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లి రమేష్, జిల్లా ఔట్‌సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు వేముల లక్ష్మీరాజం ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నల్గొండ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు జానమ్మపై జరిగిన దాడి ఘటనను నాయకులు తీవ్రంగా ఖండించారు. పారిశుద్ధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని, అలాంటి కార్మికులపై దాడులు జరగడం బాధాకరమని పేర్కొన్నారు. కార్మికుల పట్ల గౌరవం, మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు.మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎండ, వానలను లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలను గుర్తించి తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న కార్మికులపై దాడులకు పాల్పడే చర్యలను సహించరాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.జానమ్మపై జరిగిన దాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన తెలిపినట్లు వారు వెల్లడించారు. మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొని జానమ్మకు సంఘీభావం తెలిపారు.

పరకాలలో కోతుల బెడద.. ప్రజలకు ఎప్పుడు విముక్తి?

▸▸వీధులు,కాలనీల్లో గుంపులుగా సంచారం..

▸▸భయాందోళనలో పట్టణ ప్రజలు



పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణంతో పాటు విలీన గ్రామాలు,వివిధ కాలనీల్లో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది.పట్టణంలోని ప్రధాన వీధులతో పాటు నీతారాంపురం,రాజీపేట,మాదారం,సీఎస్ఐ కాలనీ, మమతానగర్,శ్రీనివాస్ కాలనీ తదితర ప్రాంతాల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.ఉదయం నుంచి రాత్రి వరకు ఇళ్ల పరిసరాలు,వీధులు,రహదారులపై స్వేచ్ఛగా తిరుగుతూ కనిపిస్తున్నాయి.కొన్ని సందర్భాల్లో ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం,ఇంటి ఆవరణలోని వస్తువులను చిందరవందర చేయడం వంటి ఘటనలతో ప్రజలు విసిగిపోతున్నారు.ముఖ్యంగా చిన్నారులు,మహిళలు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.చేతుల్లో ఆహార పదార్థాలు,సంచులు పట్టుకొని వెళ్లేవారిని కోతులు వెంబడించడం, ఒక్కసారిగా మీదకు రావడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ద్విచక్ర వాహనదారులకు సైతం కోతుల సంచారం ఇబ్బందికరంగా మారుతోంది.గతంలో పలువురిపై కోతులు దాడి చేసిన సంఘటనలు కూడా చోటుచేసుకోవడంతో ప్రజల్లో భయం మరింత పెరిగింది.రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడదతో ఇంటి ముందు ఆహార పదార్థాలు పెట్టుకోవాలన్నా,ఆరబెట్టిన వస్తువులను కాపాడుకోవాలన్నా ప్రజలకు తలనొప్పిగా మారింది.ముఖ్యంగా ఉదయం,సాయంత్రం వేళల్లో గుంపులుగా వచ్చే కోతుల కారణంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పిల్లలు ఇంటి బయట ఆడుకోవడానికి కూడా తల్లిదండ్రులు అనుమతించలేని పరిస్థితి నెలకొంది.ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కోతుల బెడద నివారణకు తగిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి కోతులను సురక్షితంగా పట్టుకుని జనావాసాలకు దూరంగా తరలించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కేవలం ఒకటి రెండు ప్రాంతాలకే పరిమితం కాకుండా పట్టణంలోని అన్ని కాలనీల్లో సమస్యను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.ప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్న ఈ సమస్యపై అధికారులు ఇంకెంతకాలం నిర్లక్ష్యం వహిస్తారని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు.గతంలో జరిగిన దాడులను దృష్టిలో పెట్టుకుని ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు,మున్సిపల్ పాలకవర్గం స్పందించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా కోతుల బెడద నుంచి పరకాల పట్టణ ప్రజలకు విముక్తి కల్పించే చర్యలు చేపడతారా? లేక ప్రజలు భయాందోళనల మధ్యే జీవనం సాగించాల్సి వస్తుందా? అన్నది వేచి చూడాలి.

▸▸జనగాంశ్రీధర్,సీతారాంపురం వాసి...

▸▸కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం...



కోతుల సంచారంతో మా కాలనీల్లో ప్రశాంతంగా ఉండలేకపోతున్నాం. ఇంటి తలుపులు తెరిచి ఉంచాలన్నా,పిల్లలను బయటకు పంపాలన్నా భయపడాల్సి వస్తోంది.ఇంటి పరిసరాల్లో ఆహార పదార్థాలను కూడా భద్రంగా ఉంచుకోలేని పరిస్థితి ఉంది.అధికారులు మా సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి కోతుల బెడద తగ్గించే చర్యలు తీసుకోవాలి.ప్రజలు ప్రమాదాల బారిన పడకముందే స్పందించి మాకు ఈ సమస్య నుంచి ఉపశమనం కల్పించాలని కోరుతున్నాం.

ఘనంగా ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవం



▸▸ముదిరాజుల ఐక్యత, హక్కుల సాధనకు సంఘటితంగా ముందుకు సాగాలి

▸▸విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలి: సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్

వర్ధన్నపేట, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు చింతకాయల దేవేందర్, మత్స్యశాఖ అధ్యక్షుడు కొండ బిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్, ఉపసర్పంచ్ మేకల దేవేందర్



మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సామాజిక వర్గం విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు. రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన హక్కులు, రిజర్వేషన్ ఫలాలను సాధించుకునేందుకు న్యాయపరమైన పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా న్యాయ సలహాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నారు.గత 12 ఏళ్లుగా ముదిరాజ్ మహాసభ పలు సామాజిక సేవా కార్యక్రమాల

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తా నిజదర్పణం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :
Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

రోజూ ఖర్జూరం తింటే జరిగేదేంటి?

ఖర్జూరాన్ని సహజంగా డ్రై ఫ్రూట్స్ లో భాగంగా తీసుకుంటారు. తీపి రుచిని కలిగిన కారణంగా దీన్ని తినడానికి అందరూ ఇష్టపడతారు. వీటిలో పోషకాలు, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉన్న కారణంగా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. అయితే ఖర్జూరాలను అప్పుడప్పుడు తినడమే తప్ప రోజూ తినేవారు తక్కువగానే ఉంటారు. ప్రతిరోజూ ఖర్జూరాలను తినడం వల్ల కింది ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.

పోషకాలకు పవర్ హౌస్..

ఖర్జూరాలలో విటమిన్-బి, కె సమృద్ధిగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, రాగి వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఫైబర్‌తో సహా బోలెడు పోషకాలు ఇందులో ఉంటాయి. ఖర్జూరాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలను సులువుగా భర్తీ చేయవచ్చు.

ఎనర్జీ బూస్టర్..

ఖర్జూరాలు గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లతో సహా వివిధ చక్కెరలతో నిండి ఉంటాయి.ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. పగటిపూట తక్షణ శక్తి అవసరమయ్యే వ్యక్తులకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలకంటే ఖర్జూరాలు ది బెస్ట్ ఎంపిక. ఖర్జూరాలలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి, ఇది చక్కెర గ్రహించే సామర్థ్యాన్ని నియంత్రిస్తుంది. శరీరంలో అకస్మాత్తుగా చక్కెర స్థాయి పెరగడం, తగ్గడం జరగదు.

ఎముకల ఆరోగ్యం..

ఖర్జూరంలో భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి, ఇవన్నీ ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలు ఏర్పడటమే కాకుండా బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..

ఫైబర్ కంటెంట్ మెరుగ్గా ఉన్న కారణంగా జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను చురుగ్గా ఉంచడం ద్వారా మలబద్ధకాన్ని నివారించడంలోనూ, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోటాకు మద్దతు ఇవ్వడంలోనూ సహాయపడుతుంది. వీటిని రోజూ తింటే పోషకాల గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలో వ్యర్థాలు తొలగిస్తుంది.

యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్..

శరీర కణాలకు నష్టం చేకూర్చే ఫ్రీ రాడికల్స్ తో పోరాడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఖర్జూరంలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది..

ఖర్జూరాలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఈ కారణంగా రక్తపోటును నియంత్రించడంలో ఇవి సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పొటాషియం రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

కృత్రిమ చక్కెరలకు ప్రత్యామ్నాయం..

సహజ చక్కెరలు కలిగి ఉన్న కారణంగా ఖర్జూరాలు శుద్ధి చేసిన చక్కెరలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ఖర్జూరంలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రిస్తాయి. కృత్రిమ చక్కెరలకు బదులుగా వివిధ తీపి ఆహారాల తయారీలో ఖర్జూరాలను ఉపయోగించవచ్చు.

(గమనిక: ఇది ఆరోగ్య నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న అంశాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్యం గురించి ఏవైనా సందేహాలుంటే వైద్యులను సంప్రదించడం మంచిది.


2024లో అత్యుత్తమ ఆహారం ఇదే..!



గ్రీస్, ఇటలీ, క్రొయేషియా, టర్కీ, స్పెయిన్, మొరాకో సహా మధ్యతరహా ప్రాంత వాసులు అనుసరించే ఆహార పద్ధతులు ఎంతో ఆరోగ్యకరంగా, పోషకాల గనిగా రుచికరంగా ఉంటాయనే పేరుంది. అందుకే వరుసగా ఏడోసారి మధ్యధరా తరహా ఆహారం 2024లో అత్యంత ఆరోగ్యకరమైన ఆహారంగా నిపుణుల ప్యానెల్ ఏడో సారి ఎంపిక చేసిందని యూఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ వెల్లడించింది.

మధ్యధరా ప్రాంతంలో భిన్న ఆహారాలను ప్రజలు తీసుకుంటుండగా ప్రధానంగా హోల్ గ్రెయిన్స్, బీన్స్, నట్స్, ఎక్స్ట్రా వర్జిన్ ఆయిల్ నుంచి చేసే అసంతృప్త కొవ్వులు, సీఫుడ్ వంటి ఆహారాన్ని అధికంగా తీసుకుంటారు. మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎక్కువగా వినియోగిస్తారు. మధ్యధరా తరహా ఆహారంతో హృద్రోగ ముప్పు, టైప్ 2 మధుమేహ ముప్పు తగ్గి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి దీర్ఘాయువు సాధ్యమవుతుందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మధ్యధరా తరహా ఆహారంలో ప్లేట్‌లో పలు రకాల ఆహార పదార్థాలను వడ్డించి ఆరగిస్తారు. వారానికి రెండుసార్లు సీఫుడ్ తీసుకుంటారు. పౌల్ట్రీ, ఎగ్స్, వెన్న, యోగర్ట్ మితంగా తీసుకుంటారు. రెడ్ మీట్, స్వీట్లు అరుదుగా తింటారు. అప్పుడప్పుడూ రెడ్ వైన్ తీసుకుంటారు. సోడియం, షుగర్, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలను బాగా తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులను అధికంగా తీసుకుంటారు.

వాకింగ్ చేస్తున్నారా .. ఈ 5 తప్పులు చేయకండి..!



వాకింగ్ చాలా సులువుగా ఎవరైనా చేయగలిగే వ్యాయామం. దీన్ని కార్డియో వ్యాయామాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీర్ఘకాలం వాకింగ్ చేసేవారిలో అధిక బరువు, రక్తపోటు నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. కానీ చాలామందికి వాకింగ్ రూల్స్ తెలియవు. నడుస్తున్నాం కదా.. ఆరోగ్యంగా ఉంటాంలే అనే అపోహలో ఉంటారు. కానీ వాకింగ్ చేసే చాలామందికి తెలియని విషయాలున్నాయి. తమకు తెలియకుండానే 5 పొరపాట్లు చేస్తుంటారు. వీటి కారణంగా చాలా నష్టాలు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇంతకీ వాకింగ్ చేసేటప్పుడు చేయకూడని పొరపాట్లేమిటో తెలుసుకుంటే..

నడిచే స్థలం.. సమయం

వాకింగ్ కు మంచి స్థలం, సమయం ముఖ్యం. పార్క్ లు, ఇంటి బయట తోట, పచ్చని వాతావరణం, సహజ కాంతి ఉండే ప్రదేశాలలో వాకింగ్ చెయ్యాలి. నగరాల్లో నివసించేవారు సూర్యుడు ఉదయించాక వాకింగ్ చేయడం మంచిది. 7గంటల లోపు వాతావరణంలో కాలుష్యం స్థాయిలు ఎక్కువ ఉంటాయట.

సౌకర్యం

వాకింగ్ షూస్, దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బరువు లేని షూస్, నడవడానికి సౌకర్యవంతమైన దుస్తులు ఎంపిక చేసుకోవాలి. కాళ్లకు సపోర్ట్ గా, అరికాళ్లు వంగడానికి సౌకర్యవంతంగా ఉన్న షూస్ ఎంచుకోవాలి.

వాకింగ్ ముందు.. తరువాత..

నేరుగా వాకింగ్ కు వెళ్లకూడదు. నడకకు 15-20 నిమిషాల ముందు నీరు త్రాగాలి. నడుస్తూ నీళ్లు తాగకూడదు. దీనివల్ల శరీరంలో నీరు, లవణాల బ్యాలెన్స్ తప్పుతుంది. నడకకు ముందు వార్మప్, నడిచిన తరువాత వార్మౌట్ కావాలి. శరీరాన్ని రిలాక్స్ చేసుకోవాలి. దీనివల్ల కండరాల నొప్పులు, ఎముకల సమస్యలు నివారించవచ్చు.

ఎలా నడవాలంటే..

సరైన భంగిమలో నడవకపోతే మోకాళ్లు, చీలమండల నొప్పులు సులభంగా వస్తాయి. వెన్ను నిటారుగా, గడ్డంపైకి లేపి స్ట్రైట్ గా నడవాలి. భుజాలు వంచి ఎప్పుడూ నడవకూడదు. ఇలా చేస్తే ఊపిరితిత్తులలో గాలి ప్రవాహం మందగిస్తుంది. ఇది వాకింగ్ చేసేటప్పుడు తొందరగా అలసిపోయేలా చేస్తుంది.

వేగం

వేగంగా వాకింగ్ చేసేటప్పుడు చిన్నచిన్న అంగలు వేస్తూ వేగంగా నడవాలి. అదే మెల్లిగా వాకింగ్ చేసేటప్పుడు పెద్ద అంగలు వేస్తూ నడిచినా ఏమీ కాదు. లేకపోతే మోకాళ్ల మీద ప్రభావం పడి సమస్యలు వస్తాయి.

(గమనిక: ఇది ఫిట్నెస్ నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న కథనాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్య సమస్యలేమైనా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది





సెలబ్రిటీలు ఫాలో అయ్యే ట్రిక్ ఇది

భోజనం తరువాత ఈ ఒక్క పని చేస్తే..!

సెలబ్రిటీలను చూసినప్పుడల్లా వారి శరీర సౌష్టవం విషయంలో ఆశ్చర్యపోతుంటాం. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో ఇది మరికాస్త ఎక్కువగానే ఉంటుంది. అసలు వారు ఏమైనా తింటారా? లేదా? అలా సన్నగా నాజూగ్గా ఎలా ఉంటారో అనే సందేహం కూడా వస్తుంది. సెలబ్రిటీలు కూడా తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదిస్తారు. కానీ తమ శరీరంలో కొవ్వు పెరగకుండా ఉండటానికి, ఆహారం జీర్ణం కావడానికి, ఇతర ఉదర సంబంధ సమస్యలు రాకుండా ఉండటానికి ఫిట్ నెస్ ట్రైనర్ సహాయం తీసుకుంటారు. అలియా భట్, కరీనా కపూర్, దీపికా పదుకొణె, అనన్య పాండే మొదలైన బాలీవుడ్ భామలకు ఫిట్ నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్నుక పర్వాణి ఓ ట్రిక్ షేర్ చేశారు. దీని గురించి పూర్తిగా తెలుసుకుంటే..

సెలబ్రిటీలు తమ శరీర సౌష్టవం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఒళ్లు పెరగకుండా ఉండటానికి ఫిట్నెస్ ట్రైనర్ల సహాయంతో ఎప్పటిప్పుడు కేలరీలను బర్న్ చేస్తుంటారు. ప్రముఖ సెలబ్రిటీలకు ఫిట్నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్నుక పర్వాణి భోజనం తరువాత చేసే అద్భుతమైన యోగా ఆసనం గురించి ఇన్స్టాగ్రామ్ లో వివరించారు. భోజనం తరువాత వజ్రాసనం వేయడం వల్ల మంచి ఫలితాలుంటాయని అంటున్నారు.

మోకాళ్ళ మీద కూర్చుని పాదాల మడమల మీద పిరుదులు ఆనించి కూర్చోవడాన్ని వజ్రాసనం అని అంటారు. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. ప్రేగు ఆరోగ్యం బాగుంటుంది. అదే విధంగా మహిళలలో ఋతుచక్రం, మానసిక ఆరోగ్యం సక్రమంగా ఉండటానికి ఈ ఆసనం సహాయపడుతుంది. భోజనం చేసిన తరువాత ఈ ఆసనం ఫాలో అయితే పై ప్రయోజనాలు చేకూరతాయి. కేవలం వజ్రాసనం మాత్రమే కాకుండా వజ్రాసనంలో కూర్చున్నప్పుడు పోషణ ముద్ర వెయడం వల్ల మరిన్ని లాభాలుంటాయి. ఈ ముద్ర వేయడానికి కుడి చేతి బొటనవేలు, చూపుడు వేలు, మధ్యవేలు మూడింటిని కలిపి ఉంచాలి. ఎడమ చేతి బొటన వేలు, మధ్యవేలు, ఉంగరపు వేలు మూడింటిని కలిపి ఉంచాలి. చలికాలంలో ఆహారం చాలా నెమ్మదిగా ఉంటుంది. వజ్రాసనంలో కూర్చుని ఈ ముద్రలు ప్రాక్టీస్ చేస్తే ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీన్ని 3 నిమిషాలతో మొదలుపెట్టి 15 నిమిషాల వరకు ఎంతసేపు అయినా వేయవచ్చు.

చలికాలంలో జ్యూసులు తాగడం మంచిదేనా? ఆయుర్వేదం ఏం చెబుతోందంటే..!

చలికాలంలో కనీసం మంచినీళ్లు కూడా ఎక్కువగా తాగబుద్దేయదు. వెచ్చని వాతావరణంలో ఉండాలని, వెచ్చని ఆహారాలు తీసుకోవాలని కోరుకుంటారు. కానీ ఆరోగ్య స్పృహ ఉన్నవారు మాత్రం సీజన్ తో సంబంధం లేకుండా పచ్చి కూరగాయలు, జ్యూసులు తాగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిదేనా అంటే కాదని చెబుతోంది ఆయుర్వేదం.చలికాలంలో జ్యూసులు ఎందుకు తాగకూడదు? ఆరోగ్యం కోసం ఏ జ్యూసులు తాగితే మంచిది? ఆయుర్వేదం ఏం చెబుతోంది? పూర్తిగా తెలుసుకుంటే..

ఆయుర్వేదం ప్రకారం చలికాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. జ్యూస్ తాగడం వల్ల అలసట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. జ్యూసులలో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్నా సరే.. ఏవి పడితే అవి తాగకూడదు. చలికాలానికి మాత్రమే నిర్దేశించిన జ్యూసులను తీసుకోవడం మంచిది. జ్యూసులలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర నిల్వలు పేరుకుపోయేలా చేస్తుంది. చాపకింద నీరులా బరువు పెరగడానికి కూడా కారణం అవుతుంది. అందుకే చలికాలంలో ఎక్కువగా జ్యూసులు తాగకూడదు. పైగా ఇవి కూలింగ్ ఎఫెక్ట్ ఇస్తాయి. వీటిని తాగితే దగ్గు, జలుబు, అజీర్ణం, వాంతులు వంటి సమస్యలొస్తాయి. అందుకే చలికాలంలో కింద పేర్కొన్న జ్యూసులు మాత్రమే మితంగా తాగాలి.

ఆరెంజ్ జ్యూస్..

ఆరెంజ్ జ్యూస్ లో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలతో పోరడడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులు తగ్గించడంలోనూ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయి.


క్రాన్బెర్రీ జ్యూస్.

క్రాన్బెర్రీ జ్యూస్ దానిమ్మ జ్యూస్ లా ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. కడుపులో మంట తగ్గిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో టాక్సిన్లు తొలించడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుండి రక్షిస్తుంది.

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ జ్యూస్ (ఎబిసి)

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ మూడు కలిపి జ్యూస్ చేసుకుని తాగితే ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. ఈ జ్యూస్ లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషఇయం, పొటాషియం, ఫోలెట్ వంటి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి.









•పేదల జీవితాలలో వెలుగుల సన్నిధి •గులాబీ జెండా రెపరెపల సునామీ •నేనేంటో మళ్ళీ చూపిస్తా..”బీఆర్ఎస్” కు పూర్వ వైభవం తెస్తా!

వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్ర రావు తో మనసులో మాట

•ఎదురులేని శక్తిగా తిరుగులేని విజయం కోసం శ్రమిస్తా! •కదన రంగంలో కి దిగుతున్నా..కార్య క్షేత్రంలో కదం తొక్కుతా!

•పెద్ద ఎత్తున “బీఆర్ఎస్” పటాలం తయారు చేస్తా.

•పార్టీ బలగం పెంచుతా..చేరికలలో సునామీ సృష్టిస్తా.

•ఉమ్మడి వరంగల్ జిల్లా గులాబీ మయంలో ముందుండి నడుస్తా.

•మళ్ళీ కేసీఆర్ సీఎం అయ్యేందుకు నా పాత్ర పోషిస్తా..

•ఉద్యమ కాలం నాటి ఊపును మళ్ళీ తీసుకొస్తా.

•వరంగల్ నుంచే “బీఆర్ఎస్” విజయానికి బాటలు వేస్తా..

•నా కర్తవ్యం నిర్వహించి..గులాబీ జెండా ఎగురవేస్తా.

•33 ఏళ్ల రాజకీయం రంగరిస్తా..

•ప్రజల గుండెల్లో గులాబీ స్థానం పదిలం చేస్తా..

•మాయ మాటల కాంగ్రెస్ కు మళ్ళీ చీకటి రోజులు తెస్తా..

•నమ్మించి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ను కనిపించ కుండా చేస్తా.

•వరంగల్ ను గులాబీ అడ్డాచేసి కాంగ్రెస్ గుండెల్లో నిద్ర పోతా.

హైదరాబాద్, నేటిధాత్రి:

నన్నపనేని నరేందర్ చిన్న వయసులోనే రాజకీయాల్లో అడుగు పెట్టారు. తొలి సారి ఎన్నికల ప్రక్రియలోనే ఆయన అఖండ విజయం సాధించారు. అది కూడా ఇండిపెండెంటుగా గెలిచిన తన నాయకత్వ పటిమ ఎంత గట్టిదో 21 ఏళ్ల వయసులోనే చూపించారు. వరంగల్‌లో వున్న సూపర్ బజార్ కోఆపరేటివ్ సొసైటి ఎన్నికల్లో పోటీ చేసిన తొలిసారే ఘన విజయం సాదించారు. ఇండిపెండెంటుగా డైరక్టర్ అయ్యారు. అలా 1993లో రాజకీయ ప్రవేశం చేసిన నన్నపనేని అప్పటి తెలుగుదేశంపార్టీలో చేరారు. కీలక భాద్యతలు నిర్వర్తించారు. పార్టీ కమిటిలో కార్యవర్గ సభ్యుడుగా కీలక భాద్యతలు నిర్వర్తించారు. అదే సమయంలో తెలంగాణ ఉద్యమం ఊపందుకున్నది. అప్పటికే కార్పోరేటర్‌గా వున్న నన్నపనేని తెలంగాణ ఉద్యమంలో బాగస్వామ్యం కావాలనుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి అంకితం కావాలనుకున్నారు. అరవై ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంతో తాను ఒక తురుపు ముక్క కావాలనుకున్నారు. తెలంగాణ అస్థిత్వం కోసం పోరాటం చేయాలనుకున్నారు. దాంతో బిఆర్ఎస్ అదినేత కేసిఆర్‌ను కలిసి బిఆర్ఎస్‌లో చేరారు. తనతోపాటు మరో ఇద్దరు కార్పోరేటర్లతో కలిసి వెళ్లి తెలంగాణ భవన్‌లో కేసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. అందుకు మాజీ ఎంపి. వినోద్ కుమార్, నరేందర్‌కు అత్యంత సన్నిహితుడైన దివంగత నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డిలతో వెళ్లి పార్టీలో చేరారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. ఉద్యమ సమయంలో వచ్చిన ఆర్టీసి ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుబంద ఆర్టీసి కార్మిక సంఘం టిఎంయూను గెలిపించడంలో నన్నపనేని కీలక భూమిక పోషించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అప్పుడున్న 8 బస్సు డిపోల్లోనూ అన్నీ చోట్ల టిఎంయు జెండా ఎగుర వేయడంలో నన్నపనేనిదే కీలక పాత్ర. నన్నపనేని నరేందర్ నాయత్వ పటిమను చూసిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, కేటిఆర్ ఆశీర్వాదంతో 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చినట్లే వచ్చి చే జారిపోయింది. ఇతరులకు అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురైంది. భవిష్యత్తులో మంచి అవకాశం తప్పకుండా వస్తుందన్న కేసిఆర్ ఆదేశాల మేరకు పనిచేసి బిఆర్ఎస్‌ను గెలిపించడం జరిగింది. దాంతో పార్టీ పరంగా కేసిఆర్ తగిన ప్రాదాన్యత కల్పిస్తూ వచ్చారు. అదే రెండు సార్లు నగర అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవకాశంకల్పించారు. అదే సమయంలో వచ్చిన వరంగల్ నగర పాలక సంస్థ ఎన్నికల్లో నన్నపనేనికి మేయర్ అవకాశం కల్పించారు. దాంతో వరంగల్ నగర పాలక సంస్థలో వున్న 66 కార్పోరేటర్లలో తూర్పు నియోజకవర్గంలో 24 సీట్లు వున్నాయి. తూర్పు నియోజకవర్గంలో మేయర్ అభ్యర్థిగా నన్నపనేని విస్తృతంగా ప్రచారం చేసి 20 కార్పోరేటర్లను గెలిపించుకున్నారు. అలా కార్పోరేషన్ మీదగులాబీ జెండా ఎగిరేందుకు కృషి చేశారు. మేయర్ అయ్యారు. మేయర్‌పదవి మూడేళ్లపాటు నిర్వహంచిన నన్నపనేని నరేందర్‌కు 2018 ముందస్తు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కేసిఆర్ అవకాశం కల్పించారు. ఆ ఎన్నికల్లో నన్నపనేని 28వేల మెజార్టీతో గెలిచారు. తర్వాత ఎక్కడ ఎన్నికలు వచ్చినా నన్నపనేనికి బాద్యతలు అప్పగిస్తే గెలుపు గులాబీ దళానికి కానుకగా ఇస్తారన్న నమ్మకం కేసిఆర్‌కు ఏర్పడింది. అయితే నన్నపనేని బిఆర్ఎస్‌లో చేరిన తర్వాత కొంత కాలానికి పరకాల ఉప ఎన్నిక వచ్చింది. ఆ సమయంలో నన్నపనేనికి అప్పగించిన నాలుగు గ్రామాల మూలంగానే ఆ ఉపఎన్నికలో బిఆర్ఎస్ గెలిచింది. ఆ ఉప ఎన్నికల్లో లోహిత, రామచంద్రా పురం, బొల్లికుంట్ల, గివిచెర్ల గ్రామాలలో ప్రచార బాధ్యతలు నిర్వహించిన నన్నపనేని ప్రచారం ఎంతో పనిచేసింది. ఆ ఎన్నికల కౌంటింగ్‌లో ఈ నాలుగు గ్రామాల నుంచి బిఆర్ఎస్‌కు పరిపూర్ణమైన మద్దతు లభించడంతో ఆ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పదివేల మెజార్టీతో విజయం సాధించింది. అప్పటి నుంచి నన్నపనేని ఎన్నికల ప్రచారం ఒక సెంటిమెంటుగా మారింది. నన్నపనేని భాద్యతలు చేపట్టిన ఏ ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ ఓడింది లేదు అని అనేక సార్లు నిరూపణ అయ్యింది. ములుగు జిల్లా పరిషత్ , మండల పరిషత్ ఎన్నికల బాధ్యతలను నన్నపనేనికి బిఆర్ఎస్ అదినేత కేసిఆర్ అప్పగించారు. ఆ మండల పరిషత్ ఎన్నికల్లో జిల్లాలో 72 ఎంపిటీసి స్థానాలు వుండగా నన్నపనేని ప్రచారంతో 66 ఎంపిటీసిలు గెల్చుకొని రికార్డు సృష్టించారు. ములుగు జిల్లాలో 8 జడ్పీటీసిలు వుంటే 8 జడ్పీటీసిలు గెలిపించారు. నిరుపేద గిరిజన బిడ్డ బడే నాగజ్యోతి జిల్లా వైస్ వైస్ చైర్మన్ చేయించారు. కొంత కాలానికి చైర్మన్ సీటు ఖాళీ అవ్వడంతో మళ్లీ నాగజ్యోతిని జడ్పీ చైర్మన్‌చేసి తన రాజనీతిని నన్నపనేని నిరూపించుకున్నారు. అలా ఎన్నికలు ఏవైనా సరే, ఏ జిల్లా అయినా సరే కేసిఆర్‌కు అనేక సార్లు కీలక భాద్యతలు అప్పగించారు. అలా మల్కాపూర్, నేరేడు చర్ల, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలు, మునుగోడు ఉప ఎన్నికలో చౌటుప్పల్ బాధ్యతలు నన్నపనేని ననేందర్ నిర్వర్తించారు. మునుగోడులో కారును గెలిపించారు. ముపై మూడేళ్ల నన్నపనేని రాజకీయ జీవన ప్రస్తానంలో విజయాలు అనేకం వున్నాయి. ఆయన నిర్వర్తించిన బాధ్యతల్లో నూరు శాతం విజయాలే వున్నాయి. ఇక ఇప్పుడు మళ్లీ సార్వత్రిక ఎన్నికల మీద దృష్టిపెట్టాల్సిన సమయం వచ్చింది. రాజకీయంగా విరామం లేకపోయినా, ప్రజా జీవితంలో అలుపెరని నాయకుడిగా ఎన్నికల బాధ్యతలు భుజాన వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. నేనేంటో మళ్లీచూపిస్తా...బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం తెస్తా అని నన్నపనేని నరేందర్ అంటున్నారు. అందుకు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. జనవరి నుంచి పార్టీలో చేరిక కార్యక్రమాలు గీసుకొండ నుంచి చేపతానని అంటున్నారు.

ఉమ్మడి వరంగల్‌లో బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తా అంటున్నారు. అందుకు నాందిగా ముందుకు సాగేందుకు ప్రణాళిక సిద్దం చేసుకుంటున్నారు. వరంగల్ ఈస్ట్‌నుంచి త్వరలో 3 వేల మంది కార్యకర్తలను పార్టీలో చేర్చుకునే కార్యక్రమం వుంటుందని నన్నపనేని చెబుతున్నారు. వరంగల్ పరిసర ప్రాంతాల నుంచి సుమారు 6 వేల మందిని పార్టీలో జాయిన్ చేసే కార్యక్రమం వుందంటున్నారు. వరంగల్‌లో జనవరిలో 20వేల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసి, చేరికల కార్యక్రమాలను ఒక పండుగలా నిర్వహిస్తానని నన్నపనేని చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్‌ను ఎదురులేని శక్తిగా తిరుగులేని పార్టీగా తయారు చేయడానికి సిద్దంగా వున్నామని నన్నపనేని చెబుతున్నారు. ఇక కదన రంగంలోకి దిగుతామంటున్నారు. కార్యక్షేత్రంలోనే వుంటామంటున్నారు. పెద్దఎత్తున బిఆర్ఎస్ పటాలం తయారు చేస్తామంటున్నారు. పార్టీ బలం, బలగం పెంచేందుకు రూట్ మ్యాప్ సిద్దం చేసుకుంటున్నామన్నారు. వరంగల్‌లో చేరికల సునామీ సృష్టిస్తానని నన్నపనేని శపథం చేస్తున్నారు. మళ్లీ కేసిఆర్ సిఎం అయ్యేదాకా అవిశ్రాంత పరిశ్రమ చేసేందుకు సిద్దంగా వున్నానని అంటున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి బిఆర్ఎస్‌కు అఖండ విజయానికి బాటలు వేస్తానని నన్నపనేని చెబుతున్నారు. ప్రజల గుండెల్లో గులాబీ జెండా పదిలం చేస్తానంటున్నారు. కాంగ్రెస్‌ను మళ్లీ చీకట్లో కలిపేస్తా అని చెబుతున్నారు. వరంగల్ జిల్లాను గులాబీ అడ్డా చేసి, కాంగ్రెస్ గుండెల్లో నిద్ర పోతా! అంటున్నారు. కేసిఆర్ వస్తేనే మళ్లీ తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందని ప్రజలను చైతన్యం చేస్తా...గులాబీ జెండా ఎగురవేస్తా!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999